بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 32

వార్షిక చందా 575/-రూ॥

**12 ఆగష్టు, 2021 క్రీ, శ.** **12 జహూర్ 1400 హి, శ.**

**02 మోహర్రం 1443 హి, ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*.

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ الَّذِیۡنَ اٰمَنُوۡا وَالَّذِیۡنَ هَادُوۡا
وَالصّٰبِـُٔوۡنَ وَالنَّصٰرٰی مَنۡ اٰمَنَ بِاللّٰهِ
وَالۡیَوۡمِ الۡاٰخِرِ وَعَمِلَ صَالِحًا فَلَا خَوۡفٌ
عَلَیۡهِمۡ وَلَا هُمۡ یَحۡزَنُوۡنَ ○ (المائدہ:70)

అనువాదం: నిశ్చయముగా విశ్వసించిన వారు, యూదులైనవారు, సాబి, నస్రాని, ఎవ్వరైనను అల్లాహ్‌ను, తరువాత వచ్చు దినమును విశ్వసించి, సత్కార్యము చేసినచో వారికెట్టి భయముండదు, వారికి దు:ఖముండదు. ( మాయిదా: 70).

**దేవుని అవతార పురుషులు, దైవ జనులను వ్యతిరేకించడం, వారిని బాధించడం వంటివి మంచి ఫలితాలనివ్వవు. అట్టి మహనీయు లను బాధిస్తూ, ఏడిపిస్తూ తాను మాత్రం సు:ఖముగా ఉంటానని ఎవరైతే భావిస్తారో వారు చాలా పెద్ద తప్పుచేస్తున్నారు. ఈ విషయంలో వారి మనస్సు వారినే మోసం చేస్తుంది.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

నిబంధనతో కూడిన విషయమేమనగా, ఎప్పుడైన ఏ వ్యక్తి అయినా ఎవరినైన ప్రేమించినచో , అది కూడ ఒక వ్యక్తి తన పిల్లలను ప్రేమించి నంతగా ప్రేమించినచో, మరొక వ్యక్తి అతనిని పదే పదే ఇతడు చనిపోయినచో బాగుండును లేదా అతని మనస్సు గాయపడు నట్లుగా మాటలు మాట్లాడినచో, లేక మరో విధముగా ఇబ్బందులకు గురి చేసినచో ఇలాంటి దుష్టస్వభావము గల అట్టి మరోవ్యక్తి పట్ల ఎవరు సంతోషంను వ్యక్తపర్చగలరు. పైగా తన పిల్లలకు శాపనార్థములు పెట్టునట్టి వ్యక్తిని, లేదా తన మనస్సును గాయపర్చు విధముగా మాట్లాడునట్టి వ్యక్తిని ఆ తండ్రి ఎలా ఆధారించగలడు?. ఈ విధము గానే దైవజనులు కూడ దేవుని కుమారుల స్థాయిని కల్గి యుంటారు. ఎందుకనగా వారు ఈ ప్రాపంచిక జీవనపు ఆకాంక్షను వీడి, అల్లాహ్ తాలా కరుణా మయమైన సంరక్షణలో చేరిపోతారు. అల్లాహ్‌యే వారి పర్యవేక్షకుడు, సంరక్షకుడు అవుతాడు. వారి కోసం పౌరుషాన్ని కల్గియుంటాడు. ఎప్పుడైన ఏ వ్యక్తి అయినా (అతడు ఎలాంటి ఆరాధనలు, ఉపవాస వ్రతాలు పాటించిన కూడ) అట్టి దైవజనులను వ్యతిరేకించినచో, వారిని బాధించడానికి ప్రయత్ని ంచినచో అలాంటి వారిపై అల్లాహ్ తాలా తన ప్రతాపాన్ని చూపిస్తాడు. ఆపై వారిని వ్యతిరేకించే వారిపై తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తాడు. అందుకు కారణం వారు అల్లాహ్ ప్రియదాసులను బాధించడం . అప్పుడు వారి నమాజ్‌లు (ఆరాధనలు) గాని, ఉపవాస వ్రతాలు గాని వారికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చవు. ఎందుకనగా నమాజ్ మరియు ఉపవాసముల ద్వారా అల్లాహ్ ప్రీతినే ఆశించడం జరుగుతుంది. కాని ఆ అల్లాహ్‌నే మరో రకముగా ఇక్కడ బాధించడం జరుగుతుంది. అలాంటప్పుడు దేవుని ఆవేశం దూరం కానంత వరకు వారికి అల్లాహ్ ప్రీతి ఎలా దక్కుతుంది?. ఆ మూర్ఖులకు ఈ దైవాగ్రహానికి గల కారణం ఏమిటో కూడ సరిగా తెలియదు. పైగా వారికి వారి నమాజ్‌లు మరియు ఉపవాస వ్రతాల వలన పొగరు ఏర్పడుతుంది. ఫలితముగా వారిపై దైవాగ్రహం రోజురోజుకు పెరిగిపోతూ ఉంటుంది. అలా వారు దేవుని సాన్నిహిత్యాన్ని పొందడానికి బదులుగా రోజు రోజుకు దేవుని నుండి దూరమై పోతారు. చివరికి వారు అలా అలా వినాశన స్థితికి చేరుకుంటారు. కాని ఏ వ్యక్తి అయితే తన అస్థిత్వాన్ని అంతమొంది ంచుకొని దైవ ఆస్థానంలో మోకరిల్లుతూ, దైవ సంరక్షణ ఒడిలో పెరిగి పెద్దవాడవుతాడో అతడిని దేవుడి కరుణా ఒడిసిపట్టుకుంటుంది. అలా చివరికి అతడు మాట్లాడినచో దేవుడు మాట్లాడినట్లే అనే స్థాయికి చేరుకుంటాడు. అప్పుడు అతడి మిత్రుడు దేవుని మిత్రుడవుతాడు, అతని శత్రువు దేవుని శత్రువు అనబడుతాడు. అలాంటప్పుడు ఒకరు ఒకవైపు దేవునికి శత్రువుగా ఉంటూ మరోవైపు గొప్ప విశ్వాసిగా ఎలా పిలిపించుకోగలడు. ఈ స్థితిలో అతని విశ్వాసమే అంతరించిపోతుంది. చివరికి అతడు దైవాగ్రహానికి గురైన వర్గీయులలో చేర్చబడుతాడు. కావున దేవుని అవతార పురుషులు, దైవ జనులను వ్యతిరేకించడం, వారిని బాధించడం వంటివి మంచి ఫలితాలనివ్వవు. అట్టి మహనీయు లను బాధిస్తూ, ఏడిపిస్తూ తాను మాత్రం సు:ఖముగా ఉంటానని ఎవరైతే భావిస్తారో వారు చాలా పెద్ద తప్పుచేస్తున్నారు. ఈ విషయంలో వారి మనస్సు వారినే మోసం చేస్తుంది. (మల్ఫూజాత్ సంపుటి1, పుట 314. ప్రచురణ 2018 ఖాదియాన్)

**అనువాదము:** ముహమ్మద్ కేవలం ఒక ప్రవక్త. నిశ్చయముగా ప్రవక్తలందరు అతని కంటే పూర్వము మరణించిరి. అతడు మరణించినను, లేక నిహతుడైనను మీరు మీ కాలికి బుద్ధి చెప్పి వెనుకకు మరలుదురా?. వెనుకకు మరలినవాడు అల్లాహ్కుఉ ఎన్నడు ఎట్టి నష్టము కల్గించలేడు. కృతజ్ఞతా బద్దులైన వారికి అల్లాహ్ నిశ్చయముగా తగిన ప్రతి ఫలమును ప్రసాదించును.

**విశ్లేషణ:** ఈ సూక్తిలో నిశ్చయముగా హజ్రత్ ఈసా (అ) మరణంను గూర్చి తెలుపబడినది. అనగా ముహమ్మద్ కూడ ఒక ప్రవక్త, ప్రవక్తను మించిన వారెవరు లేరు. వారి (స) కన్న పూర్వము అవతరించిన ప్రవక్తలందరు పరమపదించారు. ఖలా అనే పదము బూత కాలమును గూర్చి ఉపయోగించినచో దాని అర్థం బాట సారులు ప్రయణించినటు వంటి ప్రయాణం కాదు. ఇక్కడ గడిచిపోయారనగా మరణించడం. కావున ఒకవేళ ఈసా అల్లాహ్ ప్రవక్తయే అయినచో తప్పకుండా మరణించి ఉంటాడు. (ఆలే ఇమ్రాన్: 145).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### అవసరానికి అనుగుణముగా ఖర్చు చేయువారి మరియు ఇతరులకు విద్యను నేర్పువారి ప్రత్యేకతలు:-

(1409) హజ్రత్ అబూ మసూద్ రజి యల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖిస్తూ వారు తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను: ఈర్ష్య పడకూడదు. కాని ఇద్దరు వ్యక్తులపై. వారిలో ఒకరికి అల్లాహ్ తాలా సంపదను అనుగ్రహించి, అవసరానికి అనుగుణముగా ఆ సంపదను ఖర్చుపెట్టు భాగ్యమును కల్పించినచో, మరొకరికి అల్లాహ్ తాలా సరైన విజ్ఞానంను అందించినచో అతడు స్వయముగా అందుకు అనుగుణముగా ఆచరిస్తూ, ఇతరులకు కూడ పాటించమని బోధించువారిపై. (ఈర్ష్య పడవచ్చును).

### జకాత్ మరియు దాన ధర్మములు తమ కష్టార్జితం నుండి చెల్లించవలెను:-

(1410) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే తమ కష్టార్జితం నుండి ఒక ఖర్జూర పండుకు సరిపాటి గానైన దాన ధర్మములు చేస్తారో పవిత్రమైన వాటిని స్వీకరించునట్టి అల్లావ్, వారు చేసిన దానధర్మములను తన కుడి చేతితో స్వీకరిస్తూ, ఏ విధముగానైతే మీరు మీ గేదల నుండి వాటి పిల్లలను పొందుతారో అదే విధముగా దాన ధర్మము చేసిన వారి సంపదను వృద్ధి పరుస్తాడు. చివరికి ఆ దాన ధర్మముల వృద్ధి ఒక పర్వతమునకు సమానమవును.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును గూర్చి వారి ఖిలాఫత్ కాలంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. వారి కాలంలో జరిగిన యుద్ధాలు, విజయాలను గూర్చి ఈ విధముగా చరిత్రలో పొందుపర్చడం జరిగింది. వారి ఖిలాఫత్ కాలం హిజ్రి 13వ సంవత్సరం నుండి హిజ్రి 23వ సంవత్సరం వరకు కొనసాగుతుంది. అనగా సుమారు 10 సంవత్సరాల కొన్ని మాసాలు అని అర్థం.

హజ్రత్ ఉమర్ ఈ విధముగా తెలిపారు: అనుచరులకు ఇంత గొప్ప ప్రాధాన్యత లభించడానికి గల కారణం వారు ఇస్లాంకు సేవలందించుటలో ఎల్లప్పుడు ముందుండేవారు, పైగా ధర్మాన్ని కాపాడుకోవడం కోసం ఒకరి కంటే మరొకరు ముందుకు వచ్చి శత్రువులతో పోరాటాలు చేసేవారు. కాని నేడు వారు ఈ ఆహ్వానంలో వెనుకడు వేసి తమ ప్రాధాన్యతను కోల్పోయారు. కావున ఈ ఆహ్వానం మేరకు ఎవరైతే ఇస్లాంను కాపాడుకోవడం కోసం తమను తాము ఇతరుల కంటే ముందుగా సమర్పించుకున్నాడో అతడే ఈ సైన్యానికి నాయకుడి అర్హతను కల్గియున్నాడు.

హిజ్రి 13వ సంవత్సరం ఒక యుద్ధం జరిగింది. ఆ యుద్ధంను నుమారిఖ్ లేదా కస్కర్ అని పిలుస్తుంటారు. హజ్రత్ అబూ ఉబైదహ్ సైన్యాన్ని తీసుకొని బయలు దేరడానికి ముందే ముసన్నిఅ హిరాకు తిరిగి వెళ్ళిపోయారు. హిరా అనే నగరం ఇరాక్‌కు చెందిన అతి పూరాతనమైన పాలన కేంద్రం. ఫరాత్ నదీకి పశ్చిమ దిశలో ఈ నది ఉంటుంది. తరువాత కాలంలో ఈ ప్రాంతంలోనే కూఫా నగరాన్ని ఏర్పాటు చేశారు.

మరల హిజ్రి 13వ సంవత్సరంలోనే సఖాతియా యుద్ధం జరిగింది. నమ్రాఖ్ యుద్ధంలో ఘోర పరాజయాన్ని రుచి చూసిన ఈరాన్ సైన్యం కస్కర్ వైపు పరుగులు తీసింది. అప్పటికే కస్కర్‌లో నర్సీ నాయకత్వంలో ముసల్మానులతో యుద్ధం చేయుటకు ఒక బలమైన సైన్యం సిద్ధముగా ఉన్నది.

జసర్ యుద్ధం కూడ హిజ్రి 13వ సంవత్సరంలో ఫరాత్ నది అంచున ముసల్మానులు మరియు ఈరానీయుల మధ్య జరిగింది. ఇస్లామీయ సైన్యానికి సైన్యాధ్యక్షులుగా హజ్రత్ అబూ ఉబైదహ్ సఖీ వ్యవహరించగా, ఈరానీయ సైన్యానికి బహుమన్ జాజ్‌వియా సైన్యాధ్యక్షుడిగా కొనసాగారు. ఇస్లామీయ సైన్యం 10వేలలో ఉండగా, ఈరానీయుల సైన్యం 30 వేలలో ఉన్నది. వారి సైన్యంలో 300ల ఏనుగులు కూడ ఉన్నాయి.

ఈ యుద్ధంలో ముసల్మానులకు చాలా నష్టం వాటిల్లింది. 4వేల మంది ముసల్మానులు వీరమరణం పొందారు. ఈరానీయుల సైనికులు 6 వేల మంది మృతి చెందారు. ఈ ఓటమి ముసల్మానులకు చాలా కాలం వరకు చేరపని గాయాన్ని మిగిల్చేది. కాని అదృష్టం కొద్ది దైవికముగా శత్రువులు ముసల్మానులను వెంబడించలేక పోయారు. అందుకు కారణం ఈరానీ సామ్రాజ్యంలో మరల ప్రకంపనలు ప్రారంభం కాసాగాయి.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇప్పుడు నేను కొంతమంది మృతుల విశిష్టతలను ప్రస్తావించెదను. ఆ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌లను కూడ చదువించదెను. మొదటి ప్రస్తావన ఫతీహ్ అబ్దుస్సలాం గారిది. వీరి పూర్తి పేరు ఫతీహ్ అబ్దుస్సలాము ముబారక్. వీరు ఈజిప్ట్‌కు చెందినవారు. గత కొన్ని రోజులు క్రితం వీరు 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. మరో ప్రస్తావన గౌ॥ రజ్యా బేగం గారిది. వీరు ఖలీల్ ముబష్షిర్ అహ్మద్ మాజీ ముబల్లిఘ్ ఇంచార్జి కెనడా, అమీర్ మిష్నరీ ఇంచార్జి సీరాలియోన్ గారి సతీమణి. వీరు కూడ కొద్ది రోజుల క్రితం మృతి చెందారు.మరో ప్రస్తావన గౌ॥ సాయిరహ్ సుల్తాన్ గారిది. వీరు డాక్టర్ సుల్తాన్ ముబష్షిర్ గారి సతీమణి. వీరు కొద్ది రోజుల క్రితం గుండె నొప్పితో మృతిచెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 జులై 2021, ( 16 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّينِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ.

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ.

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును గూర్చి వారి ఖిలాఫత్ కాలంను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. వారి కాలంలో జరిగిన యుద్ధాలు, విజయాలను గూర్చి ఈ విధముగా చరిత్రలో పొందుపర్చడం జరిగింది. వారి ఖిలాఫత్ కాలం హిజ్రి 13వ సంవత్సరం నుండి హిజ్రి 23వ సంవత్సరం వరకు కొనసాగుతుంది. అనగా సుమారు 10 సంవత్సరాల కొన్ని మాసాలు అని అర్థం. వారి కాలంలో లభించిన అఖండ విజయాలను గూర్చి ప్రస్తావించుతూ అల్లామా షుబ్లి నుఉమాని తమ పుస్తకంలో ఈ విధముగా పొందుపర్చారు. హజ్రత్ ఉమర్ కాలంలో విజయం సాధించిన భూభాగపు వైశాల్యము 22 లక్షల 51 వేల 30 మర్బిఅ మైళ్ళ దూరం అని నిర్ధారించబడింది. వారు జయించిన ప్రాంతాలు ఈ విధముగా ఉన్నాయి: సీరియా, ఈజిప్ట్, ఈరాన్, ఈరాక్, ఖజకిస్తాన్, ఆర్మానియా, ఆజార్, బాయుజాన్, ఫారిస్, కర్మాన్, ఖరాసాన్, మరియు మక్రాన్‌లు గలవు. ఈ మక్రాన్‌లో బులూచిస్తాన్‌కు చెందిన కొంత భూభాగము కూడ గలదు.

ఇస్లామీయ యుద్ధాలు మరియు విజయాల పరంపర హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ కాలంలోనే ప్రారంభమైనాయి. హజ్రత్ అబూబకర్ కాలంలోనే సిరియా మరియు ఇరాక్ దేశాలలో ఇస్లామీయ సైన్యం జిహాద్‌లోనే లీనమై ఉన్నది. ఒకే సమయంలో అనేక చోట్ల యుద్ధాలు జరుగుచుండేవి. ఆపై కూడ ఈ పరంపర కొనసాగుతుండేది. ఈ పరంపర హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ కాలంలో కూడ కొనసాగింది. హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా ఖిలాఫత్ కాలంలో ఈ యుద్ధాలు ప్రత్యేకముగా కనిపించసాగాయి. హజ్రత్ ఉమర్ తమ బాధ్యతలలో లీనమై ఉన్నప్పటికి ప్రతి విజయోత్సవ సమయంలో ఇస్లామీయ సైన్యంలో పాల్గొనేవారు. వారు తమ ఖిలాఫత్ కాలంలో ఎన్నడు కూడ ఏ యుద్ధంలో పాల్గొనలేదు. కాని ఇస్లామీయ సైన్యంను గూర్చి సైన్యాధ్యక్షులకు మదీనా నుండి మార్గదర్శకాలు పంపించేవారు. లేదా వారు ఏ చోట ఉన్న కూడ అక్కడి నుండి సైన్యంతో సంప్రదింపులు జరుపుతుండేవారు. కొన్ని యుద్ధాల పూర్వాపరాలను పరిశీలించి చూసినచో హజ్రత్ ఉమర్ ప్రతి రోజు ఇస్లామీయ సైన్యాధ్యక్షులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లుగా మనకు తెలుస్తుంది. హజ్రత్ ఉమర్ మదీనాలో కూర్చొని ముసల్మానులకు తమ సైన్యాన్ని క్రమబద్ధీకరించుకోవాలని మార్గదర్శకాలు పంపేవారు. ఒక విధముగా ఆయా ప్రాంతాల సరిహద్దులు, భౌగోళిక పరిస్థితుల పట్టిక వారి ముందు ఉన్నట్లుగా, దానిని వారు చూస్తున్నట్లుగా అక్కడి ముసల్మానులకు ఆయా ప్రాంతాలను గూర్చి ఎంత వివరముగా తెలియజేసేవారు. లేదా ఆ ప్రాంతాలు హజ్రత్ ఉమర్ కన్నుల ముందు ఉన్నట్లుగా చేప్పేవారు. ఇమాం బుఖారి సహి బుఖారిలో హజ్రత్ ఉమర్‌ను గూర్చి ఈ విధముగా వ్రాసారు: వఖాల ఉమర్ రజియల్లాహు అన్‌హు ఇన్ని లఅజ్‌హిజ్ జైషి వ ఇన్ని ఫి స్వలాతి అనగా నేను నా సైన్యాన్ని సిద్ధం చేసి, ఆ తరువాత నమాజ్ చేస్తుంటాను అని హజ్రత్ ఉమర్ తెలిపేవారు. అనగా వారు ఎంతగా చింతనను కల్గి ఉండేవారనగా నమాజ్‌లో కూడ వారు

ఇస్లామీయ సైన్యాన్ని క్రమబద్ధీకరించు, యుద్ధ విధానలను గూర్చి ఆలోచించేవారు. మరల ఆ నమాజ్‌లోనే వారి కోసం దుఆలు కూడ చేసేవారు. ఈ కారణం చేతనే హజ్రత్ ఉమర్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఇస్లామీయ సైన్యం అత్యంత క్లిష్ట పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన విజయాలను సాధించడాన్ని మనం చూస్తున్నాము.

సయ్యద్ మీర్ మహ్మూద్ అహ్మద్ గారు కూడ హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ కాలంను గూర్చి ఒక వ్యాసాన్ని వ్రాసారు. మన రిసర్చ్ సెల్ వారు ఆ వ్యాసం నుండి కూడ సహాయంను పొందుతూ కొన్ని నోట్స్‌ను తయారు చేశారు. అయినా కూడ ఈ నోట్స్‌ను మూల గ్రంథాల నుండి పోల్చి చూడడమైనది. ఆ నోట్స్ సరైనవే అని తేలింది. ఈరాన్ మరియు ఇరాక్‌లను జయించిన విధానమును గూర్చి వారు ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ కాలంలో ఫారసీయులతో యుద్ధం కొనసాగుచున్నది. ఆ మధ్య కాలంలోనే హజ్రత్ అబూబకర్ అనారోగ్యమునకు గురైనారు. ఆ కారణం చేత ఇస్లామీయ సైన్యానికి సందేశాలు, సూచనలు అందడంలో ఆలస్యమయ్యేది. అందుకని హజ్రత్ మునన్నిఅ ఇస్లామీయ సైన్యంలో తన ప్రతినిధిని నియమించి యుద్ధ పరిస్థితులను గూర్చి తెలియజేయడం మరియు మరికొంత సహాయంను యాచించడం కోసం వారు స్వయముగా హజ్రత్ అబూబకర్ సన్నిధికి చేరుకున్నారు. హజ్రత్ మునన్నిఅ మదీనా చేరుకొని, హజ్రత్ అబూబకర్‌కు యుద్ధ వాతవరణంను గూర్చి వివరముగా తెలియజేశారు. అందుకు హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉమర్‌ను పిలిపించి, ఓ ఉమర్ ! నేను నీకు తెలియజేయు విషయాన్ని శ్రద్ధగా వినుము, ఆ తరువాత దానికి అనుగుణముగా ఆచరించుము అని ఆదేశించారు. ఈ రోజు సోమవారం. ఈ రోజే నేను మరణిస్తానని భావిస్తున్నాను. ఈ విషయాన్ని హజ్రత్ అబూబకర్ స్వయముగా తెల్పుచున్నారు. ఒకవేళ నేను మరణించినచో సాయంత్రం కంటే ముందే ముసల్మానులకు జిహాద్ పట్ల ఉత్సాహంను కల్పించి వారిని మునన్నిఅ తో పంపించుము. ఒకవేళ నేను ఆలస్యముగా రాత్రి వేళ మరణించినచో ఉదయం ముందుగా ముసల్మానులను సమావేశపర్చి, మునన్నిఅతో పంపించుము. నా మరణం వలన ఎంత పెద్ద ఇబ్బంది ఎదురైనా కూడ నీవు దేవుని ఆదేశాలను, అతని ధర్మశాస్త్ర ఆదేశాలను ఆచరించుటలో నిర్లక్ష్యం వహించకూడదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు నేను ఏలా నడుచుకున్నానో నీకు తెలుసుకదా?. నిజానికి చూసినచో ప్రజలకు, ప్రాణులకు ఆ రోజును మించిన ఇబ్బంది కరమైన రోజు ఎన్నడు రాలేదు. దేవుని ప్రమాణం! ఒకవేళ నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాన్ని ఆచరించుటలో ఏ కొద్ది సమయం ఆలస్యం చేసినా కూడ దేవుడు మనలను అవమానపర్చేవాడు. మనలను శిక్షించేవాడు. మదీనాలో నిప్పు రవ్వలు ఎగిసి పడుతుండేవి. మొత్తానికి హజ్రత్ అబూబకర్ మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ బాధ్యతలను చేపట్టారు. ఆపై మొట్ట మొదట ఆ వీలునామ అనుసారం హజ్రత్ అబూబకర్‌ను సమాధి చేసిన మరుసటి రోజు ఉదయం ప్రజలను సమావేశ పర్చారు. నూతన ఖలీఫా బైఅత్ చేయుటకు నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు గుమికూడినారు. మూడు రోజుల వరకు వారు వస్తూనే ఉన్నారు. హజ్రత్ ఉమర్ ఆ అవకాశాన్ని అదృష్టముగా భావించారు. ప్రజలందరి ముందు జిహాద్ ప్రాధాన్యతను గూర్చి ప్రసంగించారు. ఒకవైపు అరబ్ ప్రజలు పూర్వ కాలం నుండే ఈరాన్ సామ్రాజ్యపు వైభవాలను, గోప్పదనాన్ని గూర్చి మరియు వారి బలమైన సైన్యాన్ని గూర్చి విని భయపడుతుండేవారు. మరోవైపు ఫారీస్ సామ్రాజ్యానికి ఇరాక్ కేంద్రమని, హజ్రత్ ఖాలిద్ లేకుండా విజయం అసాధ్యమని ప్రజలు సాధారణముగా ఆలోచించసాగారు. అందుకనే మౌనంగా ఉండిపోయారు. హజ్రత్ ఉమర్ చాలా రోజుల వరకు జిహాద్ ప్రాధాన్యతను గూర్చి ప్రసంగాలు చేస్తూనే ఉన్నారు. కాని ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. చివరికి నాలుగవ రోజు ఎంత గొప్పగా ప్రసంగించారనగా శ్రోతల మనస్సులు చలించిపోయాయి. ప్రజలలో విశ్వాస ఉత్సాహం పరుగులెత్త సాగింది. ఆ క్రమంలోనే హజ్రత్ అబూఉబైదహ్ బిన్ మస్ఊద్ సఖ్ఫీ ముందుకు వచ్చి నేను సిద్ధముగా ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. అందుకు నేను సిద్ధముగా ఉన్నాను అనే నినాదంను ఇచ్చారు. ఆ జిహాద్ కొరకు తమ పేరును ప్రకటించారు. వారి తరువాత హజ్రత్ సఅద్ బిన్ రబిఇ, సలీద్ బిన్ ఖైస్ ముందుకు వచ్చారు. వారు ముందుకు రావడంతోనే ముసల్మానుల హృదయాలలో విశ్వాస ఉత్సాహం ఉరకలేసింది. ఫలితముగా వారు ఎంతో ఉత్సాహంతో, ఉద్వేగంతో ఒకరి కంటే మరొకరు ముందుకు వచ్చి ఇరాక్ యుద్ధం కొరకు తమ పేర్లను ప్రకటించుకున్నారు. వాస్తవానికి అంతకు ముందు కూడ ఇరాక్ సైన్యంపు బాధ్యతలు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ చేతిలో ఉన్నప్పటికి హజ్రత్ అబూబకర్ రజి తమ ఖిలాఫత్ చివరి కాలంలో సిరియాలో జరుగుతున్న యుద్ధాల ప్రాధాన్యత దృష్ట్యా వారిని సిరియాకు వెళ్ళమని ఆదేశించారు. కావున ప్రస్తుతం ఇరాక్ సైన్యాధ్యక్ష బాధ్యతలను మునన్నిఅ బిన్ హారస్ చేపట్టుచున్నారు. హజ్రత్ ఉమర్ ఇరాక్‌తో యుద్ధం చేయుటకు ముసల్మానులను ప్రోత్సహిస్తున్న తరుణంలో హజ్రత్ మునన్నిఅ కూడ మదీనాలోనే ఉన్నారు. కావున వారు కూడ ఒక ఉత్సాహ భరిత ప్రసంగాన్ని ప్రసంగించారు. ఈ క్రమంలోనే వారు ప్రజలారా! ఈ యుద్ధాలను మీరు కఠినమైనవిగా, బాధకరమైనవిగా భావించకండి. మనం ఫారసీయులపై యుద్ధం చేశాము, వారి ప్రాంతాలను జయించాము. ఇన్షా అల్లాహ్ ఈ యుద్ధం తరువాత కూడ మనకు విజయం చేకూరుతుంది అని తెలిపారు. కావున మదీనా మరియు మదీనా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాల నుండి ఒక వీరుల సైన్యం సిద్ధమైపోయింది. అన్ని ప్రసంగాలను విన్న తరువాతే ఈ సైన్యం సిద్ధమైపోయింది. తబ్రీ మరియు బిలాద్రీలు ఆ సైన్యంలో 1000 మంది ఉన్నట్లుగా పేర్కొన్నారు. కితాబుల్ అఖ్బార్ అత్తవాల్ రచయిత అల్లామా అబూ హనీఫా దీనార్వి 5వేల మంది సైనికులుగా ఉన్నట్లు పేర్కొన్నారు. బహుశా ఈ సైన్యం మదీనా నుండి బయలు దేరుచున్నప్పుడు 1000 మందితోనే ఉండవచ్చును. కాని వారు ముందుకు సాగుతున్న కొద్ది చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు కూడ సైన్యంలో చేరడం వలన వారి సంఖ్య 5 వేలకు చేరవచ్చును. ఎందుకనగా బిలాద్రీ మరియు హనీఫాలు వివరణాత్మముగా తెలిపారు: సైన్యాధ్యక్షుడు మార్గ మధ్యలో ఏ అరబ్ తెగవారిని చూసిన కూడ వారిని సైన్యంలో చేరమని ప్రోత్సహించేవారు. ఇప్పుడు ఆ సైన్యానికి నాయకుడు ఎవరు? అనే ప్రశ్న కూడ ఉత్పన్నమవుతుంది. హజ్రత్ ఉమర్ దృష్టిలో హజ్రత్ మునన్నిఅ ఉన్నప్పటికి నూతన సైన్యం తయారు చేయబడినందున ఆ సైన్యానికి నాయకుడు ఎవరు అనే ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతుంది. హజ్రత్ ఉమర్ అబూ ఉబైదహ్ సఖ్ఫీని ఇందుకోసం ఎంచుకున్నారు. తమ రక్తాన్ని ఇస్లామీయ మొక్కకు ధారపోసిన ఆరంభకాలపు ముహాజిర్ మరియు అన్సార్ మహాశయులను వీడి తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించినటు వంటి ఒక వ్యక్తిని నాయకుడిగా నియమించడం వలన కొందరికి ఈ ఎంపిక బాధను కల్గించినది. అందుకు కారణంను హజ్రత్ ఉమర్ ఈ విధముగా తెలిపారు: అనుచరులకు ఇంత గొప్ప ప్రాధాన్యత లభించడానికి గల కారణం వారు ఇస్లాంకు సేవలందించుటలో ఎల్లప్పుడు ముందుండేవారు, పైగా ధర్మాన్ని కాపాడుకోవడం కోసం ఒకరి కంటే మరొకరు ముందుకు వచ్చి శత్రువులతో పోరాటాలు చేసేవారు. కాని నేడు వారు ఈ ఆహ్వానంలో వెనుకడు వేసి తమ ప్రాధాన్యతను కోల్పోయారు. కావున ఈ ఆహ్వానం మేరకు ఎవరైతే ఇస్లాంను కాపాడుకోవడం కోసం తమను తాము ఇతరుల కంటే ముందుగా సమర్పించుకున్నాడో అతడే ఈ సైన్యానికి నాయకుడి అర్హతను కల్గియున్నాడు. హజ్రత్ అబూ ఉబైదహ్ తరువాత సఅద్ బిన్ ఉబైదహ్, సలీద్ బిన్ ఖైస్‌లు కూడ ఇరాక్‌తో యుద్ధం చేయడానికి పిలిచినప్పుడు హజ్రత్ ఉమర్ పిలుపును స్వాగతించారు. వారితో హజ్రత్ ఉమర్ ఇలా అన్నారు: ఒకవేళ మీరు నా పిలుపును స్వాగతించుటలో మొదటి వరసలో ఉన్నట్లైయితే మీరు ఇస్లాంను స్వీకరించినప్పుడు కూడ ముందు ఉన్నందున నేను మీకే ప్రాధాన్యతను ఇచ్చేవాడిని అని తెలిపారు. మొత్తానికి సలీద్ బిన్ ఖైస్ పై అబూ ఉబైదహ్‌కు ప్రాధాన్యతను ఇచ్చుటకు ఈ ఒక్క కారణమే గాకుండా హజ్రత్ ఉమర్ మరొక కారణంను కూడ తెలిపారు. అదేమనగా, ఈ యుద్ధంలో ఆలోచించి నెమ్మదిగా ముందుకు అడుగులు వేసే వ్యక్తి అవసరం కూడ ఉండెను. అతడు సహనంతో, ఓర్పుతో ప్రణాళిక బద్ధముగా యుద్ధాన్ని ముందుకు తీసుకపోవలసి ఉండెను. కాని సలీద్ బిన్ ఖైస్ సైన్యాన్ని ముందుకు

తీసుకవెళ్ళడంలో చాలా తొందర పాటును ప్రదర్శిస్తుంటారు. ఏది ఏమైనప్పటికి హజ్రత్ ఉమర్ ముందుగా తమను తాము అంకితం చేసుకోవడం వలన అబూ ఉబైదహ్‌కు ఈ బాధ్యతలు అప్పగించినప్పటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల అసంఖ్యా సేవలను, అమితమైన అనుభావాలను ప్రక్కన పెట్టుటను సబబుగా భావించలేదు. అందుకే వారు అబూ ఉబైదహ్ సఖ్ఫీతో అనుచరుల సలహాలు, సంప్రదింపులతో తప్పకుండా ప్రయోజనాలను పొందాలని, నిర్వాహణ పరమైన అంశాలలో వారి అభిప్రాయానికి అనుగుణముగా నడుచుకోవాలని హితబోధ చేశారు. అనేక చారిత్ర గ్రంథాలలో ఈ విషయాన్ని పొందుపర్చడం జరిగింది. చరిత్ర పుస్తకమైన తబ్రీలో కూడ ఈ ఘటన గలదు. దాని నుండి ఈ ఘటనను సేకరించడం జరిగింది.

హిజ్రి 13వ సంవత్సరం ఒక యుద్ధం జరిగింది. ఆ యుద్ధంను నుమారిఖ్ లేదా కస్కర్ అని పిలుస్తుంటారు. హజ్రత్ అబూ ఉబైదహ్ సైన్యాన్ని తీసుకొని బయలు దేరడానికి ముందే ముసన్నిఅ హిరాకు తిరిగి వెళ్ళిపోయారు. హిరా అనే నగరం ఇరాక్‌కు చెందిన అతి పూరాతనమైన పాలన కేంద్రం. ఫరాత్ నదికి పశ్చిమ దిశలో ఈ నది ఉంటుంది. తరువాత కాలంలో ఈ ప్రాంతంలోనే కూఫా నగరాన్ని ఏర్పాటు చేశారు. హిరా నగరానికి వెళ్ళి తమ సైన్యపు బాధ్యతలను చేపట్టారు. కాని అతి త్వరలోనే హజ్రత్ ముసన్నిఅ తన సైన్యాన్ని తీసుకొని వెనుకడుగు వేయవలసిన తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకు గల కారణాలను ఈ విధముగా పేర్కొనడం జరుగుతుంది. ఈరాన్ సామ్రాజ్యపు ఆస్థానీకులలో మరియు మంత్రులలో, సామంత రాజులలో పరస్పరం భిన్నాభిప్రాయాలు, బేధాభిప్రాయాలు ఏర్పాడ్డాయి. ఫలితముగా ఒక నూతన మరియు యోధ్యుడైన వ్యక్తిత్వపు నాయకుడు తెర ముందుగా వచ్చాడు. ఆ నాయకుడు ఫరాక్‌జార్ గవర్నర్ కుమారుడైన రుస్తం. ఈరానీ సామ్రాజ్యానికి రుస్తంను చక్రవర్తిగా ప్రకటించారు. ఫలితముగా తమ పరస్పర బేధాభిప్రాయాలతో సామ్రాజ్య శక్తిని బలహీన పరుస్తున్న ఈరాన్ సామ్రాజ్యపు సామంత రాజులు కూడ రుస్తుం ఆధిపత్యం ముందు శిరస్సు వంచారు. రుస్తుం ఎంతో పరాక్రమశాలి, సమర్థవంతమైన వ్యూహరచనా సామార్థ్యం గల వ్యక్తి. అతడు హన్నాన్ అధికారాన్ని స్వీకరించడంతోనే ముసల్మానులు జయించిన రాజ్యాల వైపు తన అనుచరులను పంపించి విద్రోహ చర్యలు ప్రారంభింప జేశాడు. ఫరాత్ ప్రక్కన ఉన్నటు వంటి జిల్లాలలో ముస్లిం పట్ల వ్యతిరేకతను పెంపొందించు ఉద్రేక ప్రసంగాలు చేయించాడు. పైగా హజ్రత్ ముసన్నిఅతో పోరాడడం కోసం ఒక పటిష్టమైన సైన్యాన్ని పంపాడు. ఆయా పరిస్థితుల దృష్ట్యా హజ్రత్ ముసన్నిఅ వెనుదిరగడంను ఉత్తమముగా భావించాడు. అందుకే వారు హిరాను వదిలి వేసి (కూపాకు సమీపంలో ఉన్నటు వంటి మరోక ప్రాంతమైన) ఖఫాన్‌కు చేరుకున్నారు. మరోవైపు రుస్తుం నిరంతరం సైనిక చర్యలలో మునిగి తేలుచున్నాడు. ఈ క్రమంలోనే అతడు ముసల్మానులతో పోరాడడం కోసం రెండు బలమైన సైన్యాలను సిద్ధం చేసి వేరు వేరు మార్గాల ద్వారా పంపాడు. ఒక సైన్యం జాబాన్ నాయకత్వంలో నమ్రాఖ్ (నమ్రాఖ్ కూడ కూఫాకు సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతం) ప్రాంతంలో గుడరాలు వేశారు. మరో సైన్యం నర్సీ నాయకత్వంలో కస్కర్ వైపు ప్రయాణమైనది. ఈ కస్కర్ నేటి బాగ్దాద్ మరియు బస్రాల మధ్య ఉన్నటు వంటి దజలా నగరానికి పశ్చిమ దిశలో ఉన్నటు వంటి నగరం. ఈ నగరపు పునాధుల పైనే నేడు వాసత్ నగరం ఏర్పాటు చేయబడింది. హజ్రత్ ముసన్నిఅకు మదీనా నుండి వచ్చి ప్రస్తుతం ఒక నెల అవుతున్నది. అప్పటికే హజ్రత్ అబూ ఉబైదహ్ ధర్మపోరాటకుల సైన్యంతో ఖఫ్ఫాన్‌కు చేరుకొని హజ్రత్ ముసన్నిఅతో కలిసిపోయారు. ఈ ఖఫ్ఫాన్ కూడ కూపాకు సమీంలో ఉన్నటు వంటి ఒక నగరం. ఈ కొన్ని వేల సైనికులతో కూడిన ఇస్లామీయ సైన్యం, ఇరాక్‌లో ముసల్మానులకు ప్రతికూల వాతవరణం ఉన్న సమయంలో యుద్ధం చేయడానికి ముందుకు వచ్చింది. పైగా ఆ సమయంలో జయించిన జిల్లాలు కూడ ముసల్మానుల చేతులలో నుండి నెమ్మది నెమ్మదిగా జారిపోతున్నాయి. హజ్రత్ అబూ ఉబైదహ్ ఖఫ్ఫాన్‌లో సైనికులను సమావేశ పర్చడం కోసం కొన్ని రోజులు బస చేశారు. ఆ తరువాత నమ్రాఖ్ నగరం వైపు బయలు దేరారు. కాని అప్పటికే అక్కడ ఒక శక్తివంతమైన ఈరాని సైన్యం ఒక అనుభవజ్ఞుడైన, వృద్ధుడైన జాబాన్ నాయకత్వంలో గుడారాలు వేసుకొని ఉన్నారు. కావున ఆ పరిస్థితులలో హజ్రత్ అబూ ఉబైదహ్ సైన్యాధ్యక్ష బాధ్యతలను హజ్రత్ ముసన్నిఅకు అప్పగించారు. అదే విధముగా మైమునా నగర బాధ్యతలను వాలిక్ బిన్ జిదారత్‌కు అప్పగించారు. మరల మీసరత్ బాధ్యతలను అమర్ బిన్ హసీమ్‌కు అప్పగించారు. ఈరాన్ సైన్యపు ఇరు పక్షాల నాయకత్వాన్ని జోషింద్ మహ మరియు మర్దాన్ షాలు చేపట్టుచున్నారు. ఈ యుద్ధంలో ఇస్లామీయ ఉత్తమ గుణగణాలను గూర్చి తెలుస్తుంది. ఈ విషయంపై మీర్ మహ్‌మూద్ అహ్మద్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా తెలిపారు: ఈ యుద్ధంలో ఇస్లామీయ ఉత్తమ గుణగణాల ఆదర్శము మనకు కనిపిస్తుంది. నమ్రాఖ్ ప్రాంతంలో ఘోరమైన యుద్ధం జరుగుతుంది. ఈరాన్ సైనికులు ఓడిపోయారు. ఈరాన్ సైన్యాధ్యక్షుడైన జాబాన్ ప్రాణాలతో బంధించబడ్డాడు. కాని జాబాన్ బంధించిన మతర్ బిన్ ఫిజా జాబాన్‌ను గుర్తుపట్టలేక పోయారు. జాబాన్ మతర్ అజ్ఞానాన్ని ఆసరా చేసుకొని పరిహారం చెల్లించి తనను తాను విడిపించుకున్నాడు. కొంత సమయం తరువాత ముసల్మానులు మరల జాబాన్‌ను బంధించారు. ఆపై హజ్రత్ అబూ ఉబైదహ్ సన్నిధికి తీసుకొని వచ్చారు. ఆపై ఈరాన్ సైన్యంలో జాబాన్‌కు ఉన్న స్థానంను గూర్చి కూడ తెలిపారు. కాని హజ్రత్ అబూ ఉబైదహ్ ఒక ముస్లిం వ్యక్తి పరిహారం తీసుకొని వదిలి వేసిన వ్యక్తిని మరల బంధించడాన్ని ఏ మాత్రం ఇష్టపడలేదు. కాని ముసల్మానులు జాబాన్‌కు ఒక చక్రవర్తికి ఉన్న అన్ని గౌరవ మర్యాధలు ఉన్నాయని కూడ తెలియజేశారు. అయినా కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ నేను వాగ్దాన భంగం చేయలేనని తేల్చి చెప్పారు. ఆపై జాబాన్‌ను వదిలి వేశారు. ఈ ఘటన ద్వారా ఇస్లామీయ సైన్యపు కార్యనిర్వాహన విధానం మరియు ఉన్నత గుణగణాలను గూర్చి కూడ మనకు తెలుస్తుంది. పైగా ముసల్మానులు విరోచితంగా పోరాడే యుద్ధంలో కూడ ముసల్మానులు తమ ఉత్తమ గుణగణాలను మర్చిపోలేదని, అప్రయోజనాలను పొందుటకు ప్రయత్నించలేదని అర్థమవుతుంది.

మరల హిజ్రి 13వ సంవత్సరంలోనే సఖాతియా యుద్ధం జరిగింది. నమ్రాఖ్ యుద్ధంలో ఘోర పరాజయాన్ని రుచి చూసిన ఈరాన్ సైన్యం కస్కర్ వైపు పరుగులు తీసింది. అప్పటికే కస్కర్‌లో నర్సీ నాయకత్వంలో ముసల్మానులతో యుద్ధం చేయుటకు ఒక బలమైన సైన్యం సిద్ధముగా ఉన్నది. అబూ ఉబైదహ్ ఆ సైన్యంలో పోరాడుటకు కస్కర్ వైపు ముందడుగు వేశారు. కస్కర్‌లో ఉన్నటు వంటి ఈరాన్ సైన్యానికి నాయకత్వం వహిస్తున్న నర్సీకి ఈరానీ సామ్రాజ్యంలో ఒక ప్రత్యేక గుర్తింపు, సముచిత స్థానం ఉండేది. పైగా అతని సైన్యపు రెండు పటాలముల నాయకత్వం వహిస్తున్న బందూవియా మరియు తీర్వియాలు ఈరానీ సామంత రాజులకు సమీప మరియు చాలా సన్నిహిత బంధువులు. ఈరాన్ ఆస్థానానికి నమ్రాఖ్ పరాజయ సమాచారం అందినది. అందు వలన రుస్తుం నర్సీకు సహాయముగా మరికొంత సైన్యాన్ని పంపుటకు ఏర్పాట్లు చేశాడు. ఈ ఏర్పాట్లు జరుగుతుండగానే మరోవైపు హజ్రత్ అబూ ఉబైదహ్ తన సైన్యాన్ని తీసుకొని చాలా వేగంగా ముందుకు కదులుతూ, నర్సీ సైన్యానికి అందగా సహాయక సైన్యం రావడానికి ముందే కస్కర్ ప్రక్కన ఉన్నటు వంటి ప్రాంతములో నర్సీ సైన్యంను చుట్టు ముట్టారు. అనగా ఆ సైన్యంపై ధాడి చేశారు. ప్రముఖ ప్రాంతమైన సఖాతియాలో ఇరు పక్షాల మధ్య భీకర యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో అల్లాహ్ తాలా అనుగ్రహాల మేరకు ముసల్మానులకు విజయం చేకూరింది. ఈ అతి పెద్ద యుద్ధం తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ కస్కర్‌కు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి అనేక ప్రాంతాలలో ఉన్నటు వంటి శత్రువులను ఎదురించుటకు ఇస్లామీయ సైన్యాన్ని పంపడం ప్రారంభించారు.

హిజ్రి 13వ సంవత్సరంలోనే బారోసమాం అనే యుద్ధం కూడ జరిగింది. బారోసమాం కస్కర్ మరియు సఖాతియా ప్రాంతాల మధ్య ఉన్నటువంటి ఒక ప్రాంతం. ఈ ప్రాంతంలో జాబాన్‌కు సహాయం అందించుటకు వచ్చినటు వంటి ఈరానీ సైన్యాధ్యక్షుడైన జాలినూస్‌తో యుద్ధం జరిగింది. రుస్తుం నర్సీకి సహాయంను అందించుటకు ఒక నాయకుడి అధ్యక్షతలో ఒక సైన్యాన్ని కస్కర్ వైపు పంపించాడు. ఈ విషయం ఏదో విధముగా హజ్రత్

అబూఉబైదహ్‌కు తెలిసింది. వారు ఎంతో చాకచక్యమును ప్రదర్శిస్తూ నర్సీకు సహాయ పటాలము అందడానికి ముందే నర్సీపై దాడిచేసి, శత్రుసైన్యాన్ని ఓడించారు. అలా శత్రుసైన్యానికి ఒక భయాన్ని కల్పించారు. అప్పుడు జాలినూస్ బారోసమాఁ ప్రాంతంలో బాఖోసయాస ప్రదేశంలో సైన్యాన్ని క్రమబద్ధీకరించాడు. బస్రా మరియు కూఫాల మధ్య ఉన్నటు వంటి నగరాలను స్వాతీస్ భూభాగ నగరాలని పిలుచుకునేవారు. బారోసమాఁ మరియు బాఖోసియాసలు కూడ ఆ నగరాలకు చెందిన రెండు నగరాలు. అబూ ఉబైదహ్ బాఖోసియా చేరుకున్నారు. చిన్నపాటి యుద్ధంతోనే ఈరాన్ సైన్యం ఓటమిపాలైనది. జాలినూస్ యుద్ధ మైదానం నుండి పారిపోయాడు. అబూ ఉబైదహ్ అక్కడే నివాసంను ఏర్పర్చుకొని చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలను కూడ పూర్తి స్థాయిలో జయించారు. ఇది తబ్రీ చరిత్రకారుని ప్రస్తావన. బిలాదరి మాత్రం జాలినోస్‌తో సయోధ్య కుదిరింది అని పేర్కొన్నాడు. కాని తరువాత చరిత్ర కారులు ఇబ్నే ఖుల్దూన్ మరియు ఇబ్నే అసీర్‌లు మాత్రం తబ్రీ అభిప్రాయాన్ని బలపరిచారు.

జసర్ యుద్ధంను గూర్చి కొన్ని రోజుల క్రితమే తెలియజేయడం జరిగింది. కాని ఆ యుద్ధాన్ని గూర్చి కూడ ఇక్కడ కూడ తప్పకుండా ప్రస్తావించవలసిన అవసరం ఉన్నది. జసర్ యుద్ధం కూడ హిజ్రి 13వ సంవత్సరంలో ఫరాత్ నది అంచున ముసల్మానులు మరియు ఈరానీయుల మధ్య జరిగింది. ఇస్లామీయ సైన్యానికి సైన్యాధ్యక్షులుగా హజ్రత్ అబూ ఉబైదహ్ సఖ్ఫీ వ్యవహరించగా, ఈరానీయ సైన్యానికి బహుమన్ జాజ్‌వియా సైన్యాధ్యక్షుడిగా కొనసాగారు. ఇస్లామీయ సైన్యం 10వేలలో ఉండగా, ఈరానీయుల సైన్యం 30 వేలలో ఉన్నది. వారి సైన్యంలో 300ల ఏనుగులు కూడ ఉన్నాయి. ఇరుపక్షాల మధ్య ఫరాత్ నది ఉండడం వలన కొంత కాలం వరకు ఇరుపక్షాల వారు ఎలాంటి పోరటాలు చేయకుండా మౌనంగానే కూర్చొని ఉన్నారు. ఆ తరువాత ఇరు పక్షాల వారు ఏకాభిప్రాయానికి వచ్చి ఆ నదిపై జసర్ అనగా ఒక వంతెనను నిర్మించారు. ఈ వంతెన కారణంగానే ఈ యుద్ధానికి జసర్ యుద్ధమని నామకరణం చేయడమైనది. వంతెన నిర్మాణం పూర్తి కాగానే బహూమన్ జాజివియా హజ్రత్ అబూ ఉబైదహ్‌కు నదిని దాటి మీరు మా వైపుకు వస్తారా? లేకా మేమే నదిని దాటి మీ వైపుకు రావడానికి అనుమతినిస్తారా? అని ప్రశ్నార్ధకమైన సందేశాన్ని పంపించారు. అందుకు ఇస్లామీయ సైన్యం నదిని దాటి ఎదురుగా ఉన్నటు వంటి శత్రువులతో పోరాడాలని హజ్రత్ అబూ ఉబైదహ్ అభిప్రాయ పడ్డారు. కాని సేనాధిపతిగా కొనసాగుచున్న వారి అభిప్రాయములు వీరిలో హజ్రత్ సలీద్ కూడ ఉన్నారు మాత్రం హజ్రత్ అబూ ఉబైదహ్ అభిప్రాయానికి భిన్నముగా ఉన్నాయి. అయినా కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ ఫరాత్ నదిని దాటి ఫారసీయుల సైన్యంపై దాడి చేశారు. కొద్ది సమయం వరకు యుద్ధం కొనసాగుతూనే ఉన్నది. ఆ తరువాత బహుమన్ జాజివియా తన సైన్యాన్ని విస్తరింపజేస్తూ ఏనుగుల సైన్యాన్ని ముందుకు పంపాలని ఆదేశించాడు. ఏనుగుల సైన్యం ఒక్కసారిగా ముందుకు వచ్చేసరికి ఇస్లామీయ సైన్యపు క్రమబద్దీకరణ చెల్లా చెదురైనది. ఫలితముగా సైనికులు అటు ఇటు పరుగులు తీసారు. హజ్రత్ అబూ ఉబైదహ్ ముసల్మానులను ఉద్దేశిస్తూ ఓ అల్లాహ్ దాసులారా! మీరు ముందుకు దూకి, ఏనుగులపై దాడి చేయండి, వాటి తొండెములను కోసివేయండి అని ఆదేశాలు జారి చేశారు. హజ్రత్ అబూ ఉబైదహ్ ఆదేశాలు జారి చేసిన తరువాత స్వయముగా ముందకు వచ్చి ఒక ఏనుగుపై దాడి చేసి దాని తొండెమును కోసినారు. ఇతర ఇస్లామీయ సైన్యం కూడ ఆ దృష్యాన్ని చూసి వేగంగా ముందుకు వచ్చి పోరాడడం ప్రారంభించారు. చాలా సంఖ్యలో ఏనుగులపై దాడి చేసి వాటి తొండెములను, కాళ్ళను నరికి వేసి వాటిపై ఉన్న సైనికులను హతమార్చారు. అనుకోకుండా హజ్రత్ అబూ ఉబైదహ్ ఒక ఏనుగు ముందుకు వచ్చారు. వారు వెంటనే దాడి చేసి దాని తొండెమును కోసివేశారు. కాని ఈ క్రమంలో వారు ఆ ఏనుగు కాళ్ళ క్రిందపడి అణిగి అమరులైనారు.

తబ్రీకి చెందిన మరొక కథనము ఈ విధముగా గలదు: హజ్రత్ అబూ ఉబైదహ్ గారి శ్రీమతి దూమా గారు ఈ యుద్ధాని కంటే ముందు ఒక కలను చూశారు. ఒక వ్యక్తి ఆకాశం నుండి స్వర్గపు పానియాన్ని ఒక పాత్రలో తీసుకొని క్రిందికి వచ్చాడు. దానిని హజ్రత్ అబూ ఉబైదహ్ మరియు జబర్ బిన్ ఉబైదహ్‌లు త్రాగినారు. అదే విధముగా వారి వంశానికి చెందిన మరి కొందరు వ్యక్తులు కూడ ఆ పానియాన్ని త్రాగినారు. దూమా గారు ఈ కలను తన భర్తకు వినిపించింది. ఆ కలకు అర్ధం వీరమరణంను పొందడం అని హజ్రత్ ఉబైదహ్ తెలిపారు. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ ఇలా ప్రసంగించారు: ఒకవేళ నేను వీరమరణం పొందినచో జబర్ సేనాధిపతిగా కొనసాగును. ఒకవేళ వారు కూడ వీరమరణం పొందినచో ఫలాన ఫలాన వ్యక్తులు సైనాధిపతిగా కొనసాగుతారు. కావున కలలో ఎవరెవరైతే వరుసగా ఆ పానియాన్ని త్రాగినారో, అదే క్రమంలో వారి పేర్లను సేనాధిపతిగా ప్రకటిస్తూ వచ్చారు. చివరికి ఇలా తెలిపారు: ఒకవేళ అబుల్ ఖాసీం కూడ వీరమరణం పొందినచో హజ్రత్ ముసన్నిఅ మీకు సేనాధిపతిగా కొనసాగును అని తెలిపారు. దూమా గారి ఆ కల అక్షర అక్షరం పూర్తి అయినది. ఈ యుద్ధంలో హజ్రత్ అబూ ఉబైదహ్ తరువాత వరుసగా ఆరుగురు వ్యక్తులు పతాకమును చేత పట్టుకొని ముందుకు సాగుతూ పోయారు, అలాగే వీరమరణం పొందుతూ పోయారు. ఎనమిదవ వ్యక్తి హజ్రత్ ముసన్నిఅ కాగా వారు ఇస్లామీయ పతాకమును చేతపట్టుకొని ఎంతో ఉత్సాహంతో దాడి చేశారు. కాని అప్పటికే ఇస్లామీయ సైన్యపు క్రమబద్దీకరణ చెల్లా చెదురైనది. పైగా సైనికులు వరుసగా ఏడుగురు సేనాధిపతులు వీరమరణం పొందడంను చూసి భయభ్రాంతులకు గురై నలువైపులకు పరుగులు తీశారు. మరి కొందరు ఏకముగా నదిలోకే దూకారు. కాని హజ్రత్ ముసన్నిఅ మరియు వారి అనుచరులు ఎంతో వీరత్వంతో పోరాడ సాగారు. చివరికి హజ్రత్ ముసన్నిఅ కూడ గాయపడినందున, శత్రువులతో పోరాడుతూనే ఫరాత్ నదిని దాటుతూ తిరిగి వచ్చారు. ఈ యుద్ధంలో ముసల్మానులకు చాలా నష్టం వాటిల్లింది. 4వేల మంది ముసల్మానులు వీరమరణం పొందారు. ఈరానీయుల సైనికులు 6 వేల మంది మృతి చెందారు. ఈ ఓటమి ముసల్మానులకు చాలా కాలం వరకు చేరపని గాయాన్ని మిగిల్చేది. కాని అదృష్టం కొద్ది దైవికముగా శత్రువులు ముసల్మానులను వెంబడించలేక పోయారు. అందుకు కారణం ఈరానీ సామ్రాజ్యంలో మరల ప్రకంపనలు ప్రారంభం కాసాగాయి. ఈ కారణం చేతనే బహుమన్ జాజివియా తిరిగి వెళ్ళాడు. ఇబ్నే అసీర్ అందుకు గల కారణంను తెల్పుచూ ఈ విధముగా వ్రాసారు: స్వయముగా ఈరాన్ సామ్రాజ్యపు రాజధాని అయినా మదాయిన్‌లో రాజ్య మంత్రులలో ఒక వర్గం రుస్తుంకు వ్యతిరేకముగా విద్రోహ చర్యలు ప్రారంభించారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ జసర్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు:

అన్నిటి కంటే పెద్దది, భయంకరమైన ఓటమి ముసల్మానులకు జసర్ యుద్ధంలో ఎదురైనది. ఈరానీ సైన్యాన్ని ఎదురించుటకు ధీటైన ఇస్లామీయ సైన్యం యుద్ధంలో పాల్గొన్నది. ఈరానీ సేనాధిపతి నది అవతల తన సైన్యాన్ని క్రమబద్ధీకరించి అవకాశం కోసం ఎదురు చూడసాగాడు. ఇస్లామీయ సైన్యం ఎంతో ఉత్సాహంతో వారిపై దాడి చేసింది. వారిని ఒత్తిడిగి గురిచేస్తూ వెనకకను తీసుకవెళ్ళింది. కాని వాస్తవానికి చూసుకున్నచో ఇది ఈరానీ సేనాధిపతి ఎత్తుగడ అని అర్ధమవుతుంది. అతడు ఆ తరుణంలో మరొక సైన్యాన్ని ప్రక్కనుండి పంపిస్తూ నదిపై ఉన్న వంతెనను ఆధీపర్చుకున్నాడు. ఆపై వెనుక భాగం నుండి నూతనముగా ముసల్మానులపై దాడి చేయించాడు. ముసల్మానులు ఉద్దేశపూర్వకముగా వెనుదిరిగారు. కాని అప్పటికే వంతెన శత్రువుల ఆధీనంలో ఉండడాన్ని చూసి, భయభ్రాంతులకు గురైనారు. అందువలన వారు తమను తాము రక్షించుకొనుటకు ప్రక్క మార్గమును ఎంచుకున్నారు. కాని వారిపై శత్రువులు చాలా బలంగా దాడులు చేశారు. దిక్కుతోచని స్థితిలో ముసల్మానుల అధిక సైనికులు నదిలోకి దూకారు. ఆ నది ప్రవాహాన్ని తట్టుకోలేక చాలా మంది కొట్టుకపోయారు. ముసల్మానులకు జరిగిన ఈ నష్టం మదీనాను కూడ కుదిపి వేసింది. హజ్రత్ ఉమర్ మదీనా వారిని సమావేశ పర్చారు. ఆపై ఇలా ప్రసంగించారు: నేడు మదీనా మరియు ఈరాన్ మధ్యలో ఎలాంటి అడ్డు అదుపు లేకుండా పోయింది. మదీనా పూర్తిగా

నిస్సహాయ స్థితిలో ఉన్నది. శత్రువులు కొన్ని రోజులలోనే మదీనాకు చేరుకునే అవకాశాలు గలవు. అందుకే నేను స్వయముగా సైన్యాధిపతిగా యుద్ధ రంగానికి వెళ్ళాలని అనుకుంటున్నాను అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. కొందరు ఈ అభిప్రాయాన్ని ఏకీభవించారు, కాని హజ్రత్ అలీ ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తూ, ఒకవేళ పొరపాటున మీరు మృతి చెందినచో ముసల్మానులందరు చెల్లాచెదురైపోతారు. వారి బలం పూర్తిగా నశించిపోతుంది. కావున మీరు అక్కడికి వెళ్ళకండి, మరొకరిని అందుకు పంపించండి అని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ సిరియాలో రోమన్ సైన్యంతో పోరాడుచున్న హజ్రత్ సఅద్‌కు “ నీవు ఈ సమయంలో ఎంత సైన్యాన్ని పంపగలవో అంత సైన్యాన్ని పంపించుము. ఎందుకనగా ప్రస్తుతం మదీనా నిస్సహాయ స్థితిలో ఉన్నది. ఒకవేళ త్వరగా శత్రువులను అడ్డుకొనలేక పోయినచో వారు మదీనాను ఆక్రమించుకునే అవకాశం ఉన్నది అని సందేశాన్ని పంపారు.

హజ్రత్ ఉమర్ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. ఇది జసర్ యుద్ధపు వాస్తవికత. ఈ యుద్ధమును గూర్చి పూర్తి వివరములు మరియు ఇతర యుద్ధములను గూర్చి తరువాత జుమాలో ప్రసావించబడును.

ఇప్పుడు నేను కొంతమంది మృతుల విశిష్టతలను ప్రస్తావించెదను. ఆ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌లను కూడ చదువించెదను. మొదటి ప్రస్తావన ఫతీహ్ అబ్దుస్సలాం గారిది. వీరి పూర్తి పేరు ఫతీహ్ అబ్దుస్సలాము ముబారక్. వీరు ఈజిప్టుకు చెందినవారు. గత కొన్ని రోజులు క్రితం వీరు 75 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి గారు నక్ష్‌బంద్ విధానమును అనుసరించేవారు. వారు తమ ఒక కుమారుడిని ధార్మిక విద్యాభ్యాసం కొరకు అంకితం చేస్తానని వాగ్దానం చేశారు. ఈ క్రమంలోనే వారు ఫతెహ్ గారిని ధార్మిక విద్యాభ్యాసం కోసం ఎంచుకున్నారు. ఫతీహ్ గారు 10 సంవత్సరాల వయస్సులోనే ఖుర్‌ఆన్ గ్రంథమును పూర్తిగా కంఠస్తం చేశారు. ఖుర్‌ఆన్ గ్రంథము పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం వలన ఫతీహ్ గారి తండ్రి గారు కూడ ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేయడం ప్రారంభించారు. అలా వారి తండ్రి గారు కూడ ఖుర్‌ఆన్ గ్రంథమును పూర్తిగా కంఠస్తం చేశారు. ఆ తరువాత దేవుడు అనుగ్రహం కురిపించడంతో ఫతెహ్ గారి తండ్రిగారు 88 సంవత్సరాల వయస్సులో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఫతీహ్ గారు ఖుర్‌ఆన్ గ్రంథమును కంఠస్తం చేసిన తరువాత అల్ అజ్‌హర్ పథకం క్రింద వారు హైస్కూల్‌లో ఎంతో విజయవంతముగా విద్యాభ్యాసంను పూర్తి చేశారు. ఆ తరువాత ఖాహిరా విశ్వవిద్యాలయం నుండి ఇంజనీరింగ్‌లో పట్టా సాధించారు. విద్యార్థి దశలో నుండే పుస్తక పఠనం పట్ల చాలా ఆసక్తి ఉన్నందున తన జేబు ఖర్చును దాచుకుంటూ పుస్తకాలను కొనుగోలు చేసేవారు, వాటిని పఠించేవారు. ఆ తరువాత మిసర్ ఏయిర్‌ఫోర్స్‌లో అధికారిగా నియమితులైనారు. వారు సైన్యంలో ఉండగా, వారు కొన్ని విప్లవాలలో, ఇస్లామీయ ఉద్యమాలలో రహస్యముగా పాల్గొంటున్నారని ఆరోపణలు కూడచేశారు. నిజానికి వారు వాటిని వ్యతిరేకించేవారు. అలాంటి భావాలు గలవారిని సంస్కరించే పనిలో ఉండేవారు. మొత్తానికి వారిపై ఆరోపణలు చేయడం వలన చాలా కాలం వరకు జైలులోనే ఉన్నారు. ఆ తరువాత విడుదలయ్యారు. విడదలైన తరువాత వారు ఇరాక్‌కు వెళ్ళిపోయారు. అక్కడ కొంత కాలం వరు ఇంజనీయర్‌గా పని చేశారు. 1991లో ఇరాక్‌పై యుద్ధం జరిగినప్పుడు వారు ఉన్నటు వంటి ప్రాంతంలో ఒకే రాత్రి 10 బాంబులు పడ్డాయి. అలా భయంకరమైన పరిస్థితిని వారు ఎదుర్కొన్నారు. వారు తమ కుటుంబ సభ్యులతో కలసి ఆ సమయంలో దుఆలు చేస్తూండి పోయారు. అల్లాహ్ తాలా ఎంతో మహత్యముగా వారిని కాపాడినాడు. ఆ తరువాత వారు అక్కడి నుండి అర్దాన్‌కు చేరుకున్నారు. అక్కడ వారు మొఅతజిలి వర్గీయులతో కలిసి ఉన్నారు. ఆ తరువాత ఈజిప్టుకు వచ్చారు. చాలా వరకు అహ్‌లే ఖుర్‌ఆన్ వర్గీయుల వైపు మ్రొగ్గు చూపారు. ఆ క్రమంలో నే వారికి జమాఅత్ పట్ల పరిచయం ఏర్పడింది. అహ్మదీయత్‌లో వారికి అన్ని రకాల ప్రశ్నలకు సమాధానం కనిపించింది. ఫలితముగా వారు బైఅత్ చేశారు. వారు బైఅత్ చేయు ఘటనను గూర్చి స్వయముగా ఇలా తెలిపారు: ఈజిప్ట్‌లో ఇబ్నే ఖల్దూన్ పేరు గల ఒక విజ్ఞాన కేంద్రములో అనేక అంశాలపై ప్రసంగాలు చేసేవారు. ఈ క్రమంలోనే 1995లో నాకు కూడ అక్కడ ప్రసంగించు అవకాశం లభించినది. అదే విధముగా వివిధ అంశాలపై ఉత్పన్నమవుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే అవకాశం కూడ లభించినది. 1998లో గౌ॥ ముస్తఫా సాబిర్ గారు ఆ ప్రసంగంలో నా ఉపన్యాసంను విని నన్ను చాలా అభినందించారు. ఆ తరువాత వారు నన్ను వారి ఇంటికి భోజనానికి పిలిచి, అక్కడ మూడు గంటల ఒక వీడియోను చూపించారు. అందులో గౌ॥ హిల్మీ షాఫీ గారు దజ్జాల్‌ను గూర్చి అహ్‌దీస్‌ల పరంగా అనేక విషయాలను ఒక క్రమ పద్ధతిలో వివరించారు. ఆ కార్యక్రమము నాకు చాలా నచ్చింది. మరల ఫతెహ్ గారు ఈ విధముగా తెలిపారు: నేను దీనిని గూర్చి అడిగి తెలుసుకోగా, సాబిర్ గారు “ఈ వివరణ దజ్జాల్‌ను హత్యచేసిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిది” అని నాతో అన్నారు. ముస్తాఫా సాబిర్ గారు మరల ఇలా తెలిపారు. వారు నాకు 1999లో ఇస్లాం తత్వజ్ఞానంను చదవడానికి ఇచ్చారు. ఆ పుస్తకం నాలో ఒక విప్లవాన్ని నెలకొల్పింది. అందువలన నేను ఇమాం మహ్ది అలైహిస్సలాంను గూర్చి ఒక వివరణాత్మక అన్వేషణ ప్రారంభించాను. ఈ క్రమంలో నేను నా స్వంత పరిశోధనలో ఏ స్థాయికి చేరుకున్నాను అనగా, ఖుర్‌ఆన్ సూక్తులను తొలిగించడం, మార్చడం వంటి ఆలోచనలు తప్పుడు ఆలోచనలని, ఇవి ఖుర్‌ఆన్ గౌరవానికి భిన్నమైనదని గ్రహించాను. పైగా నేను ధార్మిక స్వతంత్ర భావాలను కల్గిన వాడిని. అందుకే అహ్మదియ్యత్‌ను గూర్చి అన్వేషణ ప్రారంభించాను. అప్పుడు అహ్మదియ్యత్ కూడ ఈ అంశాలనే ప్రచారం చేస్తుందని తెలుసుకున్నాను. ఈ క్రమంలో కొన్ని ఖుర్‌ఆన్ సూక్తులను గూర్చి అడిగి తెలుసుకోగా, ముసఫ్తా సాబిర్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యాఖ్యానములు గల 5 సంపుటీలను ఇచ్చారు. ఆపై ఇందులో అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని సమాధానం ఇచ్చారు. నేను వాటిని చదివి చూడగా, అందులో నా ప్రశ్నలన్నింటికి సమాధానాలు నా ఆలోచనలు, అభిప్రాయాలకు అనుగుణముగానే ఉన్నాయని తెలుసుకున్నాను. మరల ఫతెహ్ గారు ఇలా తెలిపారు: ఆ తరువాత నేను చాలా బాగా ఆలోచించాను. దైవవాణి, సువార్తవాణుల విషయంలో అసత్య వాగ్దానాలు చేయడం చాలా పెద్ద నేరం. కాని ఇమాం మహ్ది అలైహిస్సలాం ప్రస్తావించిన విషయాలన్ని సత్యవంతమైన, మార్గదర్శకమైన, ఆధ్యాత్మిక అంశాలకు చెందిన విషయాలని తెలుసుకున్నాను. ఒకటి రెండు భావాలను ఎవరైన చెప్పవచ్చునని, కాని ఈ స్థాయి మేరకు సత్యఅవగాహణను కల్పించడం, ఇంత పెద్ద స్థాయిలో ఈ శతాబ్దంలో ఇలాంటి అరుదైన అవకాశం అల్లాహ్ తాలా ఎవరికి కల్పించకపోవడం వంటివి చూసినచో ఇంత గొప్ప అదృష్ట భాగ్యాన్ని దైవవాణులు, సువార్తవాణుల విషయంలో అసత్యమాడు వ్యక్తికి అల్లాహ్ తాలా అనుగ్రహించడం సాధ్యమేనా? అనే ఆలోచన కల్గింది. చివరికి దుఆలు చేయగా, 2001లో ముస్తఫా సాబిర్ గారు ఈజిప్ట్‌కు వచ్చారు. అప్పుడు నేను వారితో నేను ఇమాం మహ్ది అలైహిస్సలాంను విశ్వసించుటకు మీ వద్దకు వచ్చాను అని తెలిపాను. నా ఉద్వేగ భావాలను చూసి కొద్ది సమయం వరకు వారికి నా మాటపై నమ్మకం కుదరలేదు. ఆ తరువాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అరబి రచనలను చదవడం ప్రారంభించాను. ఫలితముగా ఆయా రచనల అర్థాలు, భావాల సముద్రపు అలలు నాలో ఉప్పొంగ సాగాయి.

ఫతీహ్ గారు జమాఅత్ కొరకు అందించిన విజ్ఞాన పరమైన సేవలు: 2005లో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ పుస్తకము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర అనగా లైఫ్ ఆఫ్ ముహమ్మద్‌ను ఆంగ్లము నుండి అరబిలోకి అనువదించారు. అల్‌హివారుల్ ముబాషిర్ కార్యక్రమములలో పాల్గొని చాలా ఉత్సాహభరితంగా నిదర్శనములతో, వివరంగా సమాధానములు ఇచ్చేవారు. వాటిని వీక్షకులు ఇష్టపడేవారు. ఒక ఈజిప్ట్ పాద్రి పవిత్ర ఖుర్‌ఆన్‌పై విమర్శలతో కూడిన ఒక సీరీస్ **హలిల్ ఖుర్‌అను కలాముల్లాహ్** అనగా ఖుర్‌ఆన్ దైవ గ్రంథమా? అనే శీర్షికతో నడిపించెను. దానికి సమాధానముగా ఫతీహ్ గారు 2006వ సం॥లో **నఅమ్ ఇన్నహు కలాముల్లాహ్** అనగా నిస్సందేహంగా

అది దైవ గ్రంథమే అనే శీర్షికతో ఒక సిరీస్ రికార్డు చేయించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అరబి ఖసాయిద్ (పద్యముల)తో కూడిన '**రూహుల్ ఖుదుస్**' అనే శీర్షికతో ఒక కార్యక్రమము నడిపించిరి. అందులో పద్యముల పదములు, భావముల మహిమను చాలా అందమైన రీతిలో స్పష్టము చేశారు. ఇవియేకాక అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీటిలో **నబువ్వాతె హఖీఖత్** అనగా పూర్తి అయిన భవిష్యవాణీలు, బరాహీనె అహ్మదియ్యలోని ఖుర్ఆన్ విజ్ఞాన పరమైన అంశలు, ఇస్లాం చరిత్ర, ఖాతమున్నబియ్యీన్ మొదలగు వంటివి వున్నాయి. ఇవియేకాక ఇంకా వారు జమాఅత్ సేవలు కూడ చేశారు. స్థానిక జమాఅత్‌లో ఒక సుదీర్ఘ కాలము వరకు ప్రచార కార్యదర్శిగా సేవలందించారు. తమను తాము జమాఅత్ కొరకు సమర్పించుకొనిరి. చాలా సంవత్సరముల వరకు జీవిత సమర్పితునిగా సేవలందించారు. జమాఅత్ కేంద్రములలో దర్స్ కూడ ఇచ్చేవారు. వారి కుమారుడు ఇబ్రాహీమ్ ఫతీహ్ గారు ఇట్లనేవారు. ఫాతిహా అధ్యాయము ప్రకారము తండ్రి గారు నిజమైన జీవితము గడిపిన వ్యక్తి. వారి జీవితము ఖిలాఫత్ కాంతితో ప్రయోజనము పొందినది. వర్తమాన ఖలీఫా పట్ల ప్రేమ, గౌరవము కొరకు విచిత్ర భావాలు కలిగి వుండిరి.

సకల కష్టముల పరిష్కారము, సర్వ సమస్యలను అర్ధము చేసుకొనుటకు, అల్లాహ్ తఆలా వైపు తీసుకెళ్లు ఏకైక మార్గము ఒక్కటే. అదే ఖిలాఫత్. ఇంకా ఇట్లు వ్రాసిరి. మాటలు, చేతలలో సంపూర్ణ సత్యముతో వుండేవారని అందరికి తెలుసు. ప్రతి పని కంటే ముందు ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధిస్తు దుఆలు చేసేవారు. నాకు ఉపదేశము చేయండని ఎవరైనా వారితో అన్నప్పుడు దుఆ చేయండి, అల్లాహ్ తఆలాతో సత్పథము అడగండి, దుఆ కొరకు వర్తమాన ఖలీఫాకు వ్రాయండని అతనికి చెప్పేవారు. వారు లోతైన జ్ఞానము, విశాల అవగాహన కలిగి వుండిరి. చాలా చదివేవారు. ప్రతి విద్యకు సంబంధించిన పుస్తకములు పఠించేవారు. క్రొత్త విషయములు, నూతన అన్వేషణలను అర్ధము చేసుకొనుటకు ప్రయత్నించేవారు. చదివిన విషయములు, సూక్ష్మ ధార్మిక విషయములను అర్ధము చేసుకొనుటకు, విశ్లేషించుటకు సమయము గడిపేవారు. దర్స్ (ధార్మిక పాఠముల)లో వారి పద్ధతి చాలా అందంగా వుండేది. అప్పుడు మధ్య మధ్యలో హాస్యమును పుట్టించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను సదా చదువుతుండేవారు. వాటి నుండి విజ్ఞానముల వజ్రములను వెలికితీసి వాటిని తమ జీవితములో దిక్సూచిగా చేసుకునేవారు. శుక్రవారము రోజు తమ ప్రసంగములో, ఎమ్.టి.ఏ కార్యక్రమాలలో ఆయా విజ్ఞాన విషయములను ప్రస్తావించేవారు. ధార్మిక సేవా భావము చాలా వుండెను. ఇంకా ఇట్లనిరి. ఆసుపత్రిలో అనారోగ్యముతో వున్నప్పుడు శ్వాస ఆడడంలో ఇబ్బంది కలుగుతున్నను అహ్మదియ్యత్ ప్రచారము చేసేవారు. ప్రజలకు ఏ ఏ సద్గుణముల గురించి చెప్పేవారో వాటిని ఇంట్లో ఆచరించేవారు. కష్ట సుఖాలలో సత్యము, నిష్టాపరతను పాటించేవారు. అల్లాహ్ తఆలాతో భేటీ కావాలని వారు చాలా పరితపించేవారు. తరచుగా ఇట్లనేవారు. ఇహలోక జీవితానికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు. ఈ ప్రపంచములో పరలోకము కొరకు కర్మలు చేయుటయే నిజమైన మోక్షము. అధికంగా అల్లాహ్ తఆలాతో కలిసే ఆసక్తి గురించి మాట్లాడేవారు. వారి కమారుడు ఇట్లు తెలిపిరి. చివరి రోజులలో నన్ను ఆందోళన స్థితిలో చూసినప్పుడు ఇట్లనేవారు. నా వద్ద కూర్చొని పదే పదే ఫాతిహా అధ్యాయము, దురూద్ షరీఫ్ చదువుతు వుండు. ఎందుకనగా అల్లాహ్ తఆలా అనుమతితోనే వ్యాధి నుండి స్వస్థత కలుగును. చికిత్స గురించి కూడ అతనికే తెలుసు. వైద్యము అతని అనుమతి లేనిదే ఏమి చేయలేదు. ఇహలోకమును నేను పట్టించుకోను. అల్లాహ్ తఆలాతో భేటీ కావాలనే ఉత్సాహమున్నది. ఈ కుమారుడే ఇట్లు వ్రాసిరి. నా తల్లి ఇట్లు చెప్పేవారు. నా భర్త జమాఅత్ సేవకు ఇతర పనులన్నిటికంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు. అధిక సమయము ఇంట్లో వుండక ఎక్కువగా బయట ప్రచారము కొరకు గడిపేవారు. అల్లాహ్ తఆలా కూడ మహిమాన్వితంగా మా పిల్లలను రక్షించేవాడు.

డాక్టర్ హాతిమ్ హిల్మీ షాఫీ గారిట్లు వ్రాసిరి. మా సోదరులు, ఉపాధ్యాయులు గౌ॥ ఫతీహ్ అబ్దుస్సలాం అల్లాహ్ తఆలాతో చేసిన ప్రతిజ్ఞను పూర్తి చేసిన వారు కొందరు విశ్వాసులలో గలరని అల్లాహ్ తఆలా నుడివిన వారిలో నిశ్చయముగా చేరిరి. బైఅత్ చేసినప్పటి నుండి మరణించే వరకు నేను వారిని ఒక విచిత్ర వ్యక్తిగా పొందాను. అల్లాహ్ తఆలా, అతని గుణములు, దైవ ఏకత్వము పట్ల అభిమాన మత్తు కలిగి వుండిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖుర్ఆన్ అభిమానులుగా వుండిరి. ఫాతిహా అధ్యాయ ప్రేమలో లీనమైరి. తమ విలువైన దర్సులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫాతిహా విశ్లేషణ ఆకాశములలో విహరించేవారు.

హుసేన్ అల్ మిస్రి ఉర్దన్ నుండి ఇట్లు వ్రాసిరి. ఫతీహ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖాదియాన్ అభిమానులుగా వుండిరి. ఖిలాఫత్ పట్ల వారికి పూర్తి నమ్మకముండెను. గొప్ప విద్యావంతులు. వారు తమ సంఘటన ఇట్లు తెలిపిరి. 2018వ సం॥లో జల్సా సాలానా ఖాదియాన్‌లో వారిద్దరు కలిసి పాల్గొనిరి. ఇట్లు చెప్పిరి. నేను ఖాదియాన్ చేరుకున్నప్పుడు నాకు నివాస ఏర్పాట్లు సరాయె వసీమ్‌లో చేశారు. అక్కడ వారు నాతో ఫతీహ్ గారు చాలా ఆప్యాయంగా కలిశారు. జల్సా సభలు ముగిసిన తర్వాత రాత్రి నాతో బరాహీనె అహ్మదియ్య విషయములు పంచుకునేవారు. వారికి ఖాదియాన్‌తో ప్రేమ వుండెను. ఖాదియాన్ గురించి ఇట్లనేవారు. ఇది మన ప్రియమైన వారి ప్రియమైన నగరము. మేము ఖాదియాన్‌లోని పుణ్యక్షేత్రాలను సదర్శించాము. ఫతీహ్ గారికి ప్రతి క్షేత్రము గురించి పూర్తి వివరములు తెలిసిన వషయము చూసి నేను ఆశ్చర్యానికి గురయ్యాను. మేము ఖాదియాన్ నుండి బయలు దేరు రోజున ఫజ్ర్ నమాజ్ తర్వాత మేము బైతుజ్జిక్ర్, బైతుద్దుఆకు వెళ్లాము. అక్కడ వారి తీవ్ర నిరాడంబరత, వినమ్రతను చూసి నేను భరించలేక పోయాను. అక్కడి నుండి మేము బహిష్తి మఖ్బరహ్‌కు వెళ్లాము. మేము చౌరస్తా వరకు చేరుకోగా తీవ్ర వ్యాకులతతో అటు ఇటు చూడసాగిరి. కొంత సమయము తర్వాత నేను ప్రశ్నించగా ఏడుస్తుండిరి, వెక్కిళ్లు పడుతుండెను. అనంతరం నేలపై సజ్దాలో పడిరి. తర్వాత నిలబడి ఆకాశము వైపు చూస్తు గద్గధ స్వరముతో ఇట్లనిరి. ఓ అల్లాహ్! నీ ప్రియుని వద్ద వుండుట నాకెంత ఇష్టమో నీకు తెలుసు. ఓ అల్లాహ్! నేటి రాత్రి నేను ఇక్కడే గడపాలని కోరుతున్న విషయము నీకు తెలుసు. కాని కొంత సమయము తర్వాత మేము బయలు దేరే సమయమవుతుంది. ఎందుకనగా ఈ సంఘటన జరిగిన రోజు నేడు బయలుదేరాలని వారికి తెలుపబడెను. నువ్వు సర్వశక్తిమంతుడవు, ప్రతి పని నీ చేతిలోనే వున్నది. నీ అనుమతితోనే అన్ని జరగుతుంటాయి. చట్టములున్నవి. కాని అవి మారుతాయి. కావున నా కండ్లకు తృప్తి కలుగుటకు నా ప్రయాణమును కొన్ని గంటల వరకు దాటవేయుము. వారికి ముందే చెప్పబడిన ప్రకారము వాహనము వచ్చెను. అందులో వారి సామాగ్రి పెట్టబడెను. కొంత సమయము తర్వాత సరాయె వసీమ్‌లో ఫతీహ్ గారు అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ అని నినదించిరి. దయామయుడైన నా అల్లాహ్ నా దుఆను ఆమోదించాడు. నా ప్రయాణము దాటవేయబడెను. వారు దైవ కీర్తనలలో, కృతజ్ఞతలు తెలుపుటలో నిమగ్నమై వుండిరి. నేను క్రిందికి రాగా వారు నన్ను గట్టిగా కౌగిలించుకున్నారు. ఫతీహ్ గారిట్లనిరి. మీరు చూశారా అల్లాహ్ తఆలా ఏ విధంగా మన ప్రియమైన మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శుభముతో మన దుఆలను ఆమోదించెను. అతడెలా ఆమోదిస్తాడు. తర్వాత వారి కండ్లలో కన్నీరు వచ్చెను. వారిని చూసి నేను ఏడ్వసాగితిని. నిర్వహకులకు అపోహ కలిగి నేడే నా విమాన టిక్కెట్ వుందని భావించిరి. వాస్తవానికి నేడు కాదు మరొక రోజు టిక్కెట్ వుంది. వారికి తమ మృతి గురించి కూడ తెలిసిపోయెను. దానిని వారు హుసేన్ గారికి తెలిపిరి. ఇక ముందు ఎలా చేయాలో అని ఎమ్.టి.ఏ. కొరకు వారు చేస్తున్న కార్యక్రమాల గురించి సూచనలిచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఒక దివ్యవాణి ఇట్లందెను. **యద్వూన లక అబ్దాలుష్షామి వ ఇబాదుల్లాహి మిన్ అరబ్**. అనగా నీ కొరకు సిరియా ధర్మమూర్తులు దుఆ చేస్తారు. అరబ్‌లోని దేవుని దాసులు దుఆ చేస్తారు. ఈ విషయము ఏమిటి ఎలా ఇది పూర్తి అగునో అల్లాహ్‌కే తెలుసు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఎక్కడెక్కడ జమాఅత్‌లు ఏర్పడినవో వాటిలో కూడ నేను ప్రస్తావించిన

ఫతీహ్ గారి ఈ ఉదాహరణతో కూడ అల్లాహ్ తఆలా అరబ్బులలో ఎలా వినమ్రములను పుట్టిస్తున్నాడో తెలుస్తుంది. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దురూద్, సలాం కూడ పంపుతారు. ప్రేమ, అభిమానము, ఆప్యాయతను కూడ చూపుతారు. ఈ విషయము గురించి సాక్ష్యమిస్తు హాతిమ్ గారు కూడ ఇలా వ్రాశారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్, వారి పుస్తకములు, పద్యములతో ఫతీహ్ గారికి వున్న ప్రేమ మాటలలో చెప్పలేనిది. మృతునికి ఖిలాఫత్‌తో గల ప్రేమ, అభిమానము, గౌరవము వారి ప్రతి మాట, కర్మలో ప్రతి ఒక్కరికి కనిపించేది. ఖిలాఫత్ అల్లాహ్ తఆలా అత్యంత గొప్ప వరమని సంపూర్ణ నమ్మకముండెను. వారీ దైవ త్రాడును చాలా గట్టిగా పట్టుకొని వుండిరి. అది లభించినందుకు వారు కీర్తి, కృతజ్ఞతల పద్యములు పాడుతుండిరి. ఖిలాఫత్ విధేయతలో లీనమై వుండిరి. దీనిని నేను కూడ చూశాను. భేటికి వచ్చినప్పుడు వారి కండ్ల నుండి, వారి ప్రతి కదలికతో అసాధారణ ప్రేమ, అభిమానము వ్యక్తమగుచుండేది. దానికి తోడు గౌరవ, మర్యాదలుండెను. చాలా పెద్ద పెద్ద గొప్ప విద్యాపరమైన అంశములు తీసుకొని వచ్చేవారు. నాకు అర్థము కానిచో వాటిని రద్దు చేసినచో లేదా మరింత పరిశోధించాలని చెప్పినచో పూర్తి సంతోషముతో దానిని అంగీకరించేవారు. వాస్తవానికి ఖిలాఫత్ సంపూర్ణ అభిమానిగా, గట్టి సహాయకారిగా వుండిరి. ఉసామా అబ్దుల్ అజీమ్ గారిట్లు వ్రాసిరి. ఫతీహ్ అబ్దుస్సలాం చాలా గొప్ప విద్వావంతులుగా వుండిరి. వయసులో పెద్ద వారైనను చాలా వినయంగా వుండేవారు. మాలోని అందరికంటే చిన్నవాడితో సైతం చాలా మర్యాదగా వ్యవహరించేవారు. అతని సలహాను ఆమోదించేవారు. చాలా గొప్ప మనసున్న మనిషి. ఎవరినైనా కోపగించుకున్నచో అందరి ముందు చాలా వినయముతో క్షమాపణలు కోరేవారు. అతని తలను ముద్దాడేవారు. మృతునికి ఇస్లాంతో చాలా ప్రేమ వుండెను. అహ్మదీ యువకులను విద్య, ఆధ్యాత్మిక వున్నటువంటి జమాఅత్ సేవకులు, సైనికులుగా సిద్ధము చేయదలచిరి. రాత్రి పొద్దుపోయేదాక మాకు ఉపదేశములు చేసేవారు. జమాఅత్ బాధ్యతల గురించి సూచించేవారు. చాలా మృదుస్వభావికులుగా వుండిరి. వారితో ఎవరైనా గర్వముగా మాట్లాడినా అతనికి కఠినముగా సమాధానము చెప్పేవారు కాదు. నాకు కూడ ఈ విషయము తెలుసు. కొందరు వారికి చాలా బాధ కూడ కలిగించారు. వారితో కఠినంగా వ్యవహరించిరి. మాట్లాడుతున్నప్పుడు వారి నోటితో అనగా ఫతీహ్ గారి నోటితో ఏదైనా గట్టి పదాలు వెలువడినను క్షమాపణ కోరేవారు. నేను ఫలానా వ్యక్తితో ఇలా మాట్లాడినాను, అతనితో క్షమాపణ కూడ కోరినానని నాకు కూడ వ్రాసేవారు. ఇటువంటి ప్రోత్సాహము చాలా తక్కువ మందిలో వుంటుంది. తమీమ్ గారిట్లు వ్రాసిరి. ఇస్లాంలో ఖిలాఫత్ లేనిదే ఏ పని చక్కగా జరగదు. వివిధ ఆలోచనల వైపు దృష్టి సారించవలసిన అవసరం లేదు. ఖిలాఫత్ అవసరమున్నది. అదే విభేదాలను దూరము చేయును. దైవ మార్గదర్శనము ఫలితంగా మనకు సూచిస్తారు. వర్తమాన ఖలీఫా అంగీకరించని ప్రతి విషయమును విడిచిపెట్టుటకు మృతులు ఎల్లప్పుడు సిద్ధంగా వుండేవారు. హుజూర్ అనగా మీతో కలిసి వచ్చిన తర్వాత ఒక విచిత్ర ఆనందములో మునిగి తేలుతున్నట్లు కనిపించేవారు. చాలా ఉత్సాహముతో భేటి గురించి, అందులో మాట్లాడిన విషయముల గురించి ప్రస్తావించేవారు. పాలస్తీనా నుండి ఒక మహిళ సమా గారిట్లు వ్రాసిరి. నేను స్వప్నములో చూసిన విషయము వాస్తవముగా కనిపించేది. నేను నా సోదరి సహెర్ కూర్చున్నాము. ఆమెకు ఎవరో ఒకరు ఇట్లు చెప్పారని ఆమె నాకు తెలిపెను. ఒక దేవదూత ఒక సమావేశములో కూర్చొని అహ్మదీయులందరిని రక్షణలోకి తీసుకొని వుండెనని అప్పుడు ఫతీహ్ గారు రాగానే ఫతీహ్ గారితో మీరు అన్నిటికంటే అందమైన మళ్లె పువ్వు అని అతడనెను. అప్పుడు నేను నా సోదరితో ఫతీహ్ గారు ఎంత పవిత్రులు, పరిశుద్ధులు అని అంటాను. అరబి డెస్క్‌కు చెందిన తాహిర్ నదీమ్ గారిట్లు వ్రాసిరి. వారొక గొప్ప విద్యావంతులైనను చాలా వినమ్రములుగా వుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములతో వారికి చాలా ప్రేమ, అభిమానముండెను. వారు దానిని ఎన్ని సార్లు చదివినారో తెలియదు. దానిలోని క్రొత్త క్రొత్త అంశములను వెలికి తీసి ప్రస్తావించేవారు. దానిపై వారు అనేక కార్యక్రమాలు కూడ రికార్డు చేయించారు. జల్సాలో కూడ అలంకరణగా వుండేవారు. వారి స్వరం చాలా గట్టిదని మా అందరికి తెలుసు. చివరి రోజు చాలా గట్టిగా నినాదాలు చేసేవారు. వారి నినాదాలలో కూడ ఒక ఉత్సాహముండేది. మనాసారా ధ్వని వస్తుందని అనిపించేది. అల్లాహ్ తఆలా వారి అడుగుజాడలలో నడుచుటకు వారి పిల్లలను అనుగ్రహించుగాక! వారి దుఆలను పిల్లల కొరకు ఆమోదించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో ప్రస్తావన గౌ॥ రజ్యా బేగం గారిది. వీరు ఖలీల్ ముబష్షిర్ అహ్మద్ మాజీ ముబల్లిఘ్ ఇంచార్జి కెనడా, అమీర్ మిష్నరీ ఇంచార్జి సీరాలియోన్ గారి సతీమణి. వీరు కూడ కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. ఖలీల్ గారిట్లు వ్రాసిరి. నా భార్య రజ్యా బేగం ప్రచార మైదానములోని సుదీర్ఘ కాలములో జీవిత సమర్పితుడైన తన భర్తతో కలిసి సహనము, ఉత్సాహము, ఆసక్తితో జమాఅత్ సేవలందించు అనుగ్రహము పొందారు. ఆఫ్రీకాలో ప్రత్యేకంగా సంపూర్ణ రీతిలో అతిథి మర్యాదలు చేయుటలో, సేవా అనుగ్రహము వారికి లభించినది. అత్యవసరము తప్ప మరేది అడగలేదు. ప్రతి పరిస్థితిలో తమ జీవిత సమర్పితుడైన భర్తతో సహనము, కృతజ్ఞతతో సేవలందించు అనుగ్రహము పొందారు. మృతురాలు ప్రార్థనలలో క్రమం తప్పేవారు కాదు. దాన ధర్మములు, ఆర్థిక త్యాగములో మనస్ఫూర్తిగా ఉత్సాహముతో పాల్గొనేవారు. మృతి చెందక ముందు చందాలన్ని పూర్తిగా చెల్లించిరి. మృతురాలు వసియ్యత్ చేసి వుండిరి. వారి జ్ఞాపకార్థము ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు. ఇంకా వారి పిల్లలున్నారు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక, స్థాయి అంతస్థులను పెంచుగాక!

మరో ప్రస్తావన గౌ॥ సాయిరహ్ సుల్తాన్ గారిది. వీరు డాక్టర్ సుల్తాన్ ముబష్షిర్ గారి సతీమణి. వీరు కొద్ది రోజుల క్రితం గుండె నొప్పితో మృతిచెందారు. ఇన్నా ఇల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము లజ్నా పాకిస్తాన్‌లో వివిధ శాఖలలో సేవలందించు అనుగ్రహము వీరికి కూడ లభించినది. ప్రజా సేవా శాఖలో ప్రత్యేకంగా అధిక సేవలందించు అనుగ్రహము లభించినది. వీరి భర్త డాక్టర్ సుల్తాన్ ముబష్షిర్ గారిట్లు వ్రాసిరి. జమాఅత్, ఖిలాఫత్‌కు విశ్వసనీయులుగా వుండిరి. మా గృహము మస్జిద్ ముబారక్‌కు సమీపములో వున్నదని చాలా సంతోషించేవారు. వీరి వివాహము జరగక ముందే వీరి అత్తమ్మ మృతి చెందిరి. వారి మామయ్య మౌలానా దోస్త్ ముహమ్మద్ షాహిద్ గారు జీవించి వుండిరి. వారికి ఎల్లప్పుడు కుమార్తెల వలె సేవలందించిరి. వారి అవసరాలన్నిటిని పూర్తి చేసేవారు. వారి వద్దకు వివిధ దేశముల నుండి వచ్చే అతిథులు ఎప్పుడు వచ్చినా వారికి అతిథి మర్యాదలు చేయుటలో చాలా జాగ్రత్త పడేవారు. ఒక జీవిత సర్పితుని కోడలిగా తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించిరి. పేదలకు చాలా సేవలు చేసేవారు. ఈ విషయములో వారు దాతృతం కలిగి వుండిరి. ఒక్కోసారి అప్పులు సైతం చేసేవారు. కొన్ని సార్లు తమ ఆభరణములు విక్రయించి పేదలకు సహాయము చేసేవారు. చందాలు క్రమం తప్పకుండా చెల్లించేవారు. వసియ్యత్ చేసి వుండిరి. ఆభరణములు విక్రయించి వారు






**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

తమ చందాలు కొన్ని చెల్లించిరి. కొన్ని పథకములలో ఆభరణములు త్యాగము చేసిరి. తమ చందాతో పాటు తమ కీర్తి శేషవులైన తల్లిదండ్రుల పేరున కూడ చందాలు తప్పక చెల్లించేవారు. శుభ్రతను చాలా ఇష్టపడేవారు. దుఆలు చేసేవారు, నమాజులు, ఉపవాసములను పాటించేవారు, తహజ్జుద్ సైతం నలుపేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారికి ఇద్దరు కుమారులున్నారు. అల్లాహ్ తఆలా వారి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక!, వారి పిల్లలకు, డాక్టర్ గారికి సహనము, ధైర్యము ప్రసాదించుగాక!

మరో ప్రస్తావన గౌ॥ ఘసూనుల్ మాజ్వానీ గారిది. వీరు సిరియా దేశస్తులైనను ప్రస్తుతం టర్కీలో నివాసముంటుండిరి. వీరు కూడ కొద్ది రోజుల క్రితం 39 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా ఇల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. చాలా కాలము నుండి అనారోగ్యముతో బాధపడుతుండిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. టర్కీ సదర్ జమాఅత్, మరబ్బి సిల్సిలహ్ సాదిఖ్ బట్ గారిట్లు వ్రాసిరి. 2015వ సం॥లో సిరియా నుండి ప్రస్థానము చేసి టర్కీ వచ్చేసిరి. 2016వ సం॥లో వారిని సదర్ లజ్న ఇస్కందరూన్‌గా నియమించబడెను. చివరి శ్వాస వరకు సదర్ లజ్నగా సేవలందించిరి. చాలా కాలము నుండి అనారోగ్యముతో వుండిరి. మంచానికి పరిమితమైనను ఎల్లప్పుడు జమాఅత్‌కు సేవలందించేవారు. ఇంటర్నెట్ ద్వారా వివిధ క్షేత్రాలలో ప్రచారము చేసేవారు. ఇంకా సిరియన్ అహ్మదీ స్త్రీల శిక్షణ, సంస్కరణలో కీలక పాత్ర పోషించారు. అందరికి మన్ననలు పొంది వుండిరి. నిజమైన సానుభూతిపరురాలు, అందరి హితం కొరుకునేవారు. మహిళలు కూడ కొందరు నాకు వ్రాశారు. వారు ఆమెను చాలా ప్రశంసించారు. అల్లాహ్ తఆలా మృతురాలితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! నేనింతకు ముందు చెప్పినట్లు నమాజ్ తర్వాత వీరందరి పరోక్ష నమాజ్ చదివింతును.

---ఖుత్బా సానియా.-----

ఓ సత్యమును కోరు, ఇస్లాం సత్య మిత్రులారా! మీకు తెలియ జేయున దేమనగా మనము జీవించు ఈ కాలము చాలా అంధాకరమైనది. విశ్వాస, కార్యాచరణ పరమైన అంశములలో చాలా సంక్షోభమేర్పడినది. నలువైపుల దౌర్జన్య, దుర్మార్గ దుమారము వ్యాపించియున్నది. విశ్వాసమను స్థలమును కేవలము నోటితో బహిర్గమగు పదాలు ఆక్రమించినవి. నీతి కార్యములను కొన్నిఆచారములు గాని దుర్వ్యమము. కపటము, మోసముతో కూడిన కార్యలుగా భావించబడినవి. నిజమైన పుణ్యమును పూర్తిగా మైమరచిపోయినారు. నేటి తత్త్వము, సహజమైన కూడ ఆధ్యాత్మిక యోగ్యతకు పూర్తిగా వ్యతిరేకమైనవి. దానిని తెలిసిన వారు, దాని కోరిక గల వారిపై చాలా వరకు చెడు ప్రభావము వేయువారు, అంధాకారము వైపు లాగు వారిగా బుజువగుదురు. ఈ విద్యలతో ప్రమేయమున్నవారు ధర్మ సంబంధమైన అంశములు అల్లాహ్ నిర్ణయించిన సూత్రములు, ఉపవాస, ప్రార్థనా మొదలగు ఆరాధనా పద్ధతులను నీచముగా పరిహాసముగా చూచె తప్పుడు నమ్మకాలుగా సృష్టింతురు. వారి హృదయాలలో అల్లాహ్ ఉనికి కూడ ఎంత మాత్రము గౌరవము లేదు. వీరిలో అధికులు నిజమైన ధర్మము నుండి పూర్తిగా దూరమై ముస్లిం సంతానముగా నుండి ధర్మమునకు బద్ధశత్రువులుగా నున్నారు. కాలేజీలలో చదువు వారితో అధికులు తమ విద్యను పూర్తి చేయకుండ ధర్మమునకు దూరముగా ఉంటూ ధర్మమును త్యజింతురు.

(12వ పేజీలో చదవండి)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రిహిల్ అజీజ్ గారి జర్మనీ పర్యటణ సందర్భముగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ముస్లింమేతరులు వ్యక్తపర్చిన అభిప్రాయాలు నివేదిక రూపంలో:

9 ఏప్రిల్ 2017.

వాల్ట్స్‌హట్ పట్టణములో మస్జిద్ బైఅతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవ సమావేశానికి మరొక పట్టణం బసేల్ నుండి వచ్చేసిన ఒక డాక్టర్ గారు ఇట్లు తెల్పిరి: శాంతియుత జీవనం కోనసాగించు ముస్లింల అన్వేషణలో నేను జీవితమంతయు గడిపాను, కాని నేడు మీరు నా కోరికను పూర్తి చేసారు. నేడు మీతో నాకు పరిచయం ఏర్పడినందున నాకు నేను ఎంతో అదృష్టవంతునిగా భావించుకొనుచున్నాను.

ఇటలీ దేశపు నుండి ఒక మహిళ తన స్నేహితురాలితో ఈ సమావేశంలో పాల్గొనిరి, వారిట్లు తెల్పిరి: నా స్నేహితురాలు ఈ కార్యక్రమములో పాల్గొనుటకు సంకోంచించుచుండెను. అందుకు గల కారణం ఇస్లాంను గూర్చి వారికి చెడు అభిప్రాయము కలదు. కాని ఈ కార్యక్రమములో పాల్గొన్న తరువాత, జమాఅత్ అహ్మదియ్య ఇమాంతో భేటి అయిన పిదప వారి ఆలోచనలు పూర్తి స్థాయిలో మారిపోయినవి. అంతేగాకా నా స్నేహితురాలు వెంటనే తన ముస్లిం స్నేహితురాలికి “మీ ధర్మము ఇంత అందమైనదని నాకు నేడే తెలిసినదని” కూడ ఫోన్ ద్వారా సందేశమును పంపినది.

బూసేనా ప్రాంతము నుండి విచ్చేసిన ముగ్గురు మహిళ విద్యావంతురాల్లు ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: ఈ కార్యక్రమము నేటి ప్రపంచ క్లిష్ట పరిస్థితులలో విశ్వ శాంతి స్థాపనకై ఒక జ్యోతి వలే క్రియాశీలత పోషించును. అహ్మదియ్య జమాఅత్ ఇమాం గారు తమ ప్రసంగంలో పరస్పర ప్రేమాభిమానాలను కల్గియుంటూ, పొరుగు వారి హక్కులను చెల్లించవలెనని ఉపదేశించిరి.

మరల మరొక అతిథి ఇట్లు తనఅభిప్రాయమును వెల్లడించెను: “మీ సమావేశంలో పాల్గొనడం వలన నేను కూడ కొన్ని శుభములను పొందగలిగాను. ఈ కార్యక్రమములో పాల్గొనడం ఎంతో గౌరవముగా భావిస్తున్నాను. ఒకవేళ నేను ఈ కార్యక్రమానికి రానిచో ఎంతో విలువైన సంపదను కోల్పోయేవాడిని, జమాఅత్ అహ్మదియ్య వలన నాకు స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చిన అవగాహన ఏర్పడినది. ఈ ఇస్లాం టీ.విలో చూపిన ఇస్లాంనకు పూర్తి భిన్నముగా ఉన్నది. ఇక్కడ నాకు కేవలం, ప్రేమా, అభిమానాలే లభించాయి. కేవలం పదాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకముగా కూడ ప్రేమాభిమానాలను చూపించువారు, ఏ మాత్రం ద్వేషము కల్గని వారు ఎందరినో కూడ నేను కలిసారు.” కావున ప్రతి అహ్మదీయుని నడవడిక, ప్రవర్తన కూడ ఒక నిశబ్ద ధర్మ ప్రచారము చేయును.

మరొక అతిథి తమ అభిప్రాయాలను ఈ విధముగా తెల్పిరి: మనమందరం ఒకే ఆరాధ్యదైవాన్ని విశ్వసించుతున్నామని నేటి వరకు నేను ఆలోచించేవాడిని. కాని వివిధ ధర్మలు వివిధమైన మార్గాలను చూపాయని నేను భావించేవాడిని. కాని ఈ కార్యక్రమానికి విచ్చేసాక తెలిసినదేమనగా, ధర్మములన్నియు ఇంచు మించు ఒకే మార్గమును చూపినాయి. ఈ విషయంను జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఎంతో ఉత్తమమైన రీతిలో మనకు వివరించిరి.” మరల ఇట్లనెను: “ అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఉగ్ర చర్యలు నిర్వహించు వారిని, దాఇష్ కార్యకలాపాలు

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

చేపట్టు వారిని ముస్లిం సమాజం నుండి వేరు చేయుచూ, వారి చర్యలకు ఇస్లాం బోధనలకు ఎలాంటి సంబంధము లేదనే విషయమును ఎంతో స్పష్టముగా వివరించడం కూడ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. వాస్తవానికి అల్లాహ్ నామముపై ప్రపంచములో విపత్తును సృష్టించు వారితో మీకు ఎలాంటి సంబంధము లేదు. ఇది కేవలం ఇస్లాం బోధనలకు దూరంగా ఉన్నవారి పనియే. కావున ప్రేమతో, సోదరభావంతో మనమందరం ఏకమై ఈ కార్యకలాపాలను వ్యతిరేకించాలి. దేవునిపై విశ్వాసం లేని వారే ఇతరులను అన్యాయముగా హతమార్చేదరని మీరు తెల్పిన విషయం నాకు ఎంతగానో నచ్చినది. ఎందుకనగా అమాయకులను హత మార్చడం అనగా తమ విశ్వాసాన్ని తామే అంతమొందించు కోవడమని అర్థం. "

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: క్రమ శిక్షణ పొందిన మన అహ్మదియ్యా చిన్నారులు కూడ పరిసరాలను ఎంతగా ప్రభావితం చేయుదురనగా ఇతరులు వ్యక్తపర్చకుండా ఉండలేక పోవుదురు. ఈ విషయమును గూర్చి ఒక మహిళ అతిథిరాలు ఈ విధముగా తన అభిప్రాయమును వ్యక్తపర్చిరి: నేను ఎంతో కృతజ్ఞతను తెల్పుచున్నాను. నా కుమారుడికి అహ్మదియ్యా బాలలతో స్నేహం గలదు, అహ్మదియ్యా బాలలతో స్నేహము ఏర్పనడిన తరువాత నా కుమారుడిలో నేను ఎంతో మార్పును, ఎన్నో ఉత్తమ లక్షణాలు వీక్షించాను. అందుకే నాకు మీ బోధనలను గూర్చి తెలుసుకోవాలనే ఆకాంక్ష కల్గినది. నా కుమారుని మిత్రులు ఎంతో సంస్కర్ణ గలవారని, ఇతరుల శ్రేయస్సు కోరువారని నాకు ఇక్కడికి వచ్చిన తరువాత తెలిసినది.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఈ నిశబ్ద ధర్మ ప్రచార ప్రభావం అహ్మదీ బాలబాలికల తల్లిదండ్రులపైఎంతో బాధ్యతను వేయుచున్నది. కావున వారి పిల్లల క్రమ శిక్షణ ప్రామాణికమును పెంచుకోవాలి, అంతేగాకా అహ్మదియ్యా బాలలు ఎల్లప్పుడు పరిసరాలను ప్రభావతం చేయునట్లుగా, ప్రపంపు చెడు అలవాట్ల నుండి దూరం ఉండుటకు తల్లిదండ్రులు దుఆ చేస్తుండాలి. ఈ మంచి అలవాట్లు రాభోవు కాలంలో ఇన్షా అల్లాహ్ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయుటలో కీలక ప్రాతను పోషించును. ఒకవేళ మన అహ్మదీ బాలలు,ఇస్లాం బోధనలకు అనుగుణముగా తమ నడవడికను మార్చుకొనుచు ఇతరులతో ఆడుకోవడం ప్రారంభించినచో వారి ముస్లిమేతర మిత్రులు వీరి సుగుణాలను చూసి తప్పకుండా అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు.

అదే విధముగా ఆగ్స్ బర్గ్ అనే మరో పట్టణంలో కూడ ఒక మస్జిద్ ప్రారంభోత్సవం జరిగినది. పెద్ద పట్టణం కావడం వలన మన సమావేశంలో అనేక మంది ప్రముఖులు , విద్యావేత్తలు, రాజకీయ నాయకులు కూడ పాల్గొనిరి. ఒక అతిథి తన అభిప్రాయమును వెల్లడిస్తూ ఇట్లు తెల్పిరి: నేడు వ్యాపింపజేయుచున్న ఈ సందేశము ఎంతో ఉత్తమమైనది. ఈ సందేశము ముస్లిం దేశాలలో గల ముస్లింలందరికి చేరవలెననునదే నా కోరిక. ఈ సందేశము ద్వారా ప్రపంచములో శాంతి ఏర్పడును. ముస్లిం దేశాలు, ముస్లిం ప్రజలు ఈ విషయమును అర్థం చేసుకున్నచో ఎంత భాగుండును. ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసుని ద్వారా జరుగుచున్న ఇస్లాం పునర్:వైభములో ముస్లింలు, ముస్లిం దేశాలు పాల్గొని ఆటంకాలు, వ్యతిరేకతలు, శత్రుత్వములు ఏర్పటూ చేయకుండా తమ వంతు సహాయమును అందించినచో ఎంత బాగుండేది.

ఒక జర్మన్ స్కూల్ ఉపాధ్యాయురాలు తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: మా స్కూల్‌లో ఇస్లాంను గూర్చి పిల్లలు అడుగే ప్రశ్నలకు కూడ నేను సమాధానం ఇవ్వలేకుంటిని. ఎందుకనగా మీడియా కేవలం ఇస్లాంను గూర్చి చెడునే ప్రసారం చేస్తుంది. కాని నేడు జమాఅత్ అహ్మదియ్యా ఇమాం గారి ప్రసంగం ద్వారా ఇస్లాంను గూర్చి ఎన్నో విషయాలు తెలిసినవి. కావున ఇక నేను పిల్లలకు స్వచ్ఛమైన ఇస్లాంను గూర్చి తెలుపెదను.

మరొక మహిళ అతిథి ఇట్లనెను: మీ ఖలీఫా గారి ప్రసంగం నా హృదయాన్ని ఎంతో ప్రభావితం చేసినది. ఇస్లాం బోధనలు ఇంత అందముగా, ఉత్తమముగా ఉంటాయని నేను ఊహించలేకుంటిని. ఈ విషయాలన్ని విన్న తరువాత ఇంత గొప్ప, అందమైన ఇస్లాం బోధనలు ఉన్నా కూడ ఇస్లాంను ఎందుకు నిందుస్తున్నారనే ప్రశ్న నా మదిలో తలెత్తుతుంది. మీ ఇస్లాం ప్రపంచమంత వ్యాపించాలని, అందరికి ఈ సందేశము చేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఆగ్స్ బర్గ్ యూనివర్సిటికి చెందిన ఒక ప్రొఫేసర్ ఇట్లనిరి: జమాఅత్ అహ్మదియ్యా ఇమాం గారు తెల్పినదే సరైన ఇస్లాం అయినచో మీకు ఖచ్చితముగా విజయము చేకూరుతుంది. వీరు ఎంతగా ప్రభావితులైనారనగా, వారి యూనివర్సిటిలో ఒక ప్రదర్శనను కూడ ఏర్పాటు చేయాలని కోరుకొనిరి. అంతేగాకా జమాఅత్ అహ్మదియ్యా ఒక ప్రత్యేకను ఏర్పర్చుకోవాలని, జమాఅత్ సందేశము ప్రతి ఒక్కరికి చేరాలని కూడ వారు తమ అభిప్రాయమును వ్యక్తపర్చిరి.

మరొక అతిథి ఇలా తెల్పెను: " అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారు నేడు ధార్మిక దీప్తితోనే గాకా, ప్రాపంచిక కోణంలో అధ్యానం చేస్తు నేటి సమస్యలన్నింటికి ఒక పరిష్కార మార్గమును చూపిరి. నేడు ఈ పరిష్కార మార్గం మనందరికి చాలా అవసరం." మరొక అతిథి ఇట్లునిరి: ఒకవేళ మనమందరం కలసి కట్టుగా, పరస్పర సహకారంతో ఐక్యమత్యముగా ముందుకు సాగినచో మనలో గల భయాందోళనలను మనము పారద్రోలవచ్చును . ఈ ఆలోచన కూడ ఎంతో ఉత్తమమైనది.

మరొక అతిథి ఇట్లు తెల్పిరి: " ఇస్లాం విధ్వేశమూరిత బోధనలు చేయునని ప్రపంచమంతయు ప్రచారం చేస్తుండగా, ఈ కార్యక్రమములో వారి ప్రచారానికి భిన్నముగా ముస్లింలు శాంతి, సామరస్యాలపై ప్రసంగించడం నన్ను ఎంతో ప్రభావితున్ని చేసింది."

మరొక అతిథి ఇట్లు తెల్పిరి: " ఇస్లాం ధార్మిక స్వేచ్ఛకు ఎంతటి ప్రాముఖ్యత నిస్తున్నదో నేటి ప్రసంగంలో విన్నాక నాకు తెలిసింది. ఈ జమాఅత్‌తో నాది ఇదే మొదటి పరిచయం. అయినా కూడ ఈ సమావేశం నాకు ఎంతో మనశాంతిని, సంతృప్తిని ఇచ్చింది. కావున నాలో ఆసక్తి పేరుగుతన్నది. ఇకపై మీ మస్జిద్‌కు రావడానికి కూడ ప్రయత్నిస్తాను. అంతేగాకుండా ఇంటర్నేట్‌పై కూడ మీ గురించి మిక్కిలి సమాచారాన్ని సేకరించుటకు ప్రయత్నించెదను.

ఒక మహిళ డాక్టర్ ఇట్లనిరి: "హృదయమును ప్రభావితం చేయు ప్రసంగము ఇది. ఇందులో కేవలం ప్రేమాభిమానాలు మాత్రమే గలవు. ఒకవేళ మనలో గల ప్రతి ఒక్కరు ఇస్లాం బోధనల ప్రకారం తమ పొరుగువారి పట్ల గౌరవముగా మెలిగినచో ఈ ప్రపంచము ఎంతో అందముగా మారును."

మరొక మహిళ అతిథి ఇట్లనిరి: "పొరుగు వారి హక్కులను గూర్చి వివరించడమైనది. నాకు ఈ విషయము ఎంతగానో నచ్చినది. ఒకవేళ మనము ఈ సందేశములో పేర్కొనట్లుగా ఒక భాగమును అనుసరించిన కూడ ఈ ప్రపంచము ఎంతో శాంతి యుతముగా, సుఖమయముగా యుండును. "

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

పోలీస్ శాఖకు చెందిన ఒక తుర్క్ అతిథి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "నేటి కార్యక్రమము మరియు ఇమాం గారి ప్రసంగముతో నేను ఎంతో ప్రభావితున్ని అయినాను. ఒకవేళ మీరు అనేక చోట్ల ఈ విధమైన సమావేశాలు నిర్వహించినచో అతి తొందరలో మీకు విజయము చేకూరును. మరల ఇట్లనిరి: నేను పోలిస్‌ను, ఇంతటి కట్టుదిట్టమైన వ్యవస్థను ఇంతవరకు నేను ఎక్కడా చూడలేదు. మీ ఏర్పాట్లను చూసి నేను చాలా నేర్చుకున్నాను."

రోహిన్‌హాం ప్రాంతానికి చెందిన మరొక అతిథి తెల్పిరి: "మేము ఇక్కడికి వచ్చాక కూడ మేము మా వారితో ఉన్నామనే భావనే మాలో కల్గుతుంది. క్రైస్తవుల కార్యక్రమాలకు కూడ నేను వెళ్ళేవాడిని, కాని అక్కడ నాకు ఇలా మన వారు అనే భావనయే కల్గలేదు. ఈ విషయంలో క్రైస్తవుల మీ వద్ద చాలా వరకు నేర్చుకోవచ్చును."

ఒక క్రైస్తవుడు స్వయముగా క్రైస్తవులు మీ నుండి చాలా నేర్చుకోవలసి యున్నదని, అది కూడ గుణగణాలలో అని స్వీకరించడం చాలా గొప్ప విషయం. మన యువకులలో విశ్వాసం రెట్టింపు కావాలి. ఏ విషయంలో కూడ మన వారు ఆందోళన చెందకూడదు. తాము ముస్లిలము అనే విషయాన్ని దాచుకోవలసిన అవసరం లేదు. భాహ్యముగా ఇస్లాం బోధనలను ప్రపంచానికి తెలియ జేయుటకు ప్రయత్నించాలి.

రోహిన్‌హాం ప్రాంతంలోనే ఒక మస్జిద్‌కు శంకుస్థాపన చేయడమైనది. ఆ కార్యక్రములో ఒక అతిథి ఇలా తెల్పిరి: "ఖలీఫా గారు ఎంతో స్పష్టముగా, ప్రతి ఒక్కరు ఆలోచించు విధముగా నేటి ప్రాపంచిక పరిస్థితులను గూర్చి హెచ్చరించడం జరిగినది. ప్రత్యేకించి ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను గూర్చి తెలియజేయడం జరిగినది. ఇది ఎంతో హర్షించదగిన విషయం".

మరొక అతిథి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " నేను మొదటిసారి మీ కార్యక్రమములో పాల్గొనుచున్నాను. రోహిన్‌హాంలో జమాఅత్ తనకంటూ ఒక స్థానాన్ని స్థాపించుకున్నదని ఈ కార్యక్రమముతోనే అర్థం అవుతుంది. త్వరగా మీ మస్జిద్ పూర్తి అయినచో దానిని వీక్షించాలని నేను కోరుకొంటున్నాను." అనగా మస్జిద్ పూర్తి అయినచో వ్యతిరేకత ఎదురుకావచ్చును. లేదా కాకపోవచ్చును. ప్రచారం జరిగిన తరువాత పరిస్థితులు ఎలా ఉండునో తెలిసి వచ్చునని వారి ఆలోచన.

: మన కార్యక్రమములో పాల్గొన్న మరొక అతిథికి మహిళల హక్కులను గూర్చి, శాంతిని గూర్చి కొన్ని అనుమానములు ఉండెను. పైగా మీ ఖలీఫా గారు ప్రపంచ శాంతికోసం ఏ విధమైన ప్రయత్నములు చేస్తున్నారని ప్రశ్నించెను. కాని నా ప్రసంగం ఆలకించిన తరువాత" నాలో తలెత్తుచున్న ప్రశ్నలన్నింటికి సమాధానం ఖలీఫా గారి ప్రసంగములో నాకు లభించాయి. పైగా నాలో ఉన్న భయాందోళనలు కూడ దూరమైనాయి. మీరు శాంతికే రాయబారులు. ముస్లిలందరు ఈ బోధనలను అనుసరించాలి. నేను నా ప్రాంతములో మీ ఈ సందేశాన్ని పూర్తి స్థాయిలో వ్యాపింప జేయుటకు ప్రయత్నించెదను" అని కూడ తెలిపెను.

సిరియాకు చెందిన ఒక మిత్రులు ఇట్లనిరి: " ముస్లిమేతర సోదరులు ఇక్కడికి వచ్చి అల్లర్లు చేయుదరనే భయం నాలో ఉండెను. అయినా కూడ మీరు ఇతర ముస్లింల కన్న ఎంతో ఉత్తమముగా ఇస్లాం బోధనలను గూర్చి ప్రసంగించారు." మరల ఇట్లనెను: జమాఅత్ అహ్మదియ్యా ఇమాం గారు నేడు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను ఇక్కడ వినిపించిరి. నేను మొదటిసారిగా అహ్మదియుల కార్యక్రమములో పాల్గొన్నాను. నేను ఇప్పుడు అధికముగా ఇస్లాంను గూర్చి అధ్యాయనం చేయాలను కుంటున్నాను. బహుశా ఒక రోజు తప్పకుండా నేను బైఅత్ చేసి మీ జమాఅత్ చేరిన ఆశ్చర్య పోవలసిన అవసరం లేదు. నేను ఇచటకు రాక ముందు అహ్మదీయులు ఖుర్ఆన్ వేరుగా ఉంటుందని విన్నాను. కాని ఇక్కడికి వచ్చాక ఆ విషయం అసత్యమని నిరూపితమైనది. "

"అహ్మదీయుల కార్యక్రమములో పాల్గొనడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందు జమాఅత్‌ను గూర్చి నాకు అంతగా విజ్ఞానం ఉండేది కాదు. కాని నేడు నేను చాలా ప్రభావితుడినైనాను. మస్జిద్‌లను ఉగ్రవాదులను తయారుచేయడానికి నిర్మిస్తారని నాకు తెలిసింది. కాని అది అసత్యమైనదని నేడే నాకు తెలిసినది. ఇక్కడ మస్జిద్ నిర్మించడం వాస్తవముగా నాకు సంతోషమును కల్గిస్తుంది. ఈ మస్జిద్ శాంతికి నిలయం కావలెను" అని మరొక అతిథి తన అభిప్రాయమును వెల్లడించెను.

మరొక మహిళ అతిథి " నేను మొదటి సారిగా జమాఅత్ సమావేశంలో పాల్గొనుచున్నాను. ఎంతో ప్రశాంతమైన వాతవరమును సృష్టించిన సమావేశం ఇది. ఇక్కడ కేవలం ప్రేమాను రాగాలను గూర్చి మరియు స్వేచ్ఛ స్వాతంత్రములను గూర్చి ప్రసంగించిరి. ఈ విషయాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి." అని తెల్పిరి.

అదే విధముగా మార్ బార్గ్ అను పట్టణంలో ఒక నూతన మస్జిద్‌కు శంకుస్థాపన చేయుడం జరిగినది. అక్కడి కార్యక్రమములో పాల్గొన్న ఒక మహిళ ఇట్లనిరి: పొరుగు వారి హక్కులను గూర్చి సందేశాన్ని అందించడం వలన నేను ఎంతో ప్రభావితురాల్ని అయినాను. ఒక క్రైస్తవరాలిగా నేను కోరునదేమనగా, క్రైస్తవులు కూడ ఈ బోధనలను అనుసరించినచో ఎంతో భాగుండును.

మరొక మహిళ అతిథి తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారి ప్రసంగంలో మహిళల ఉన్నత స్థానమును గూర్చి ప్రసంగించడం అందమైన ధార్మిక బోధనలకు ఎంతో నిదర్శనం. మీ ధర్మములో పురుషులకు, మహిళలకు సమాన హక్కులు గలవు. ఈ విషయము నాకు ఎంతగానో నచ్చినది."

లార్డ్ మేయర్ గారు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ఇలా తెల్పిరి: విచారకరమైన విషయం ఏమిటనగా ముస్లింపై ఎన్ని ఆరోపణలు చేయుచున్నారనగా, చివరికి వారు తమను తాము ఆరోపణలనుండి రక్షించుకొనుటకు తప్పకుండా సమాధానం ఇచ్చుకోవలసి వస్తున్నది. కాని ఒకవేళ ఈ పశ్చిమ దేశానికి చెందిన ఒక హిందువు లేదా క్రైస్తవుడు ఇతరులపై దౌర్జన్యం చేసినచో గత కొన్ని రోజుల క్రితం నార్వేలో ఒక క్రైస్తవుడు క్రైస్తవ ధర్మము పేరున హత్యచేసినచో ఎవరు కూడ ఈ చర్యను వారి ధర్మము వైపు చూపలేదు.

మరొక అతిథి జూలియా గారిట్లు తమ అభిప్రాయమును తెల్పిరి: ఎంతో ప్రశాంతముగా సాగుతున్న ఈ కార్యక్రమములో ప్రసంగ అంశం కూడ నన్ను ఎంతగానో అబ్బురపర్చినది. మనము భక్తుల హక్కులను నెరవేర్చనిచో దేవున్ని ఆరాధించి ఏం ప్రయోజనం. నేను ఇక్కడికి రాక ముందు వరకు ఇస్లాం సార్థ్యపరమైన, హింసాత్మక బోధనలను బోధించునని నమ్మేదానిని. కాని నేటి ఈ కార్యక్రమము నా మదిలో ఇస్లాం పట్ల గల చెడు ఆలోచనలన్నింటిని దూరం చేసినది. అంతేగాకా నేడు నేను ఇస్లాం యొక్క శాంతి, సోదరభావంతో కూడిన బోధనల పట్ల అవగాహనను కల్గి యున్నాను.

మరొక అతిథురాలు ఇలా తెల్పిరి: నేటి అంధాకార సమయంలో ఈ సందేశం ఆకాశంలో ఒక వెలుగు వలె ప్రకాశించుచున్నది. మానవత్వంను గూర్చి మీరు ప్రసంగించగా నా కన్నులలో కన్నీరు కారాయి.

మార్గ్‌బర్గ్ నుండి వచ్చిన మరొక అతిథుడు ఇట్లు తెలిపెను: ఇస్లాం ధార్మక స్వేచ్ఛకు అనుమతి నిచ్చినదనే విషయంను తెలుసుకున్న నేను ఎంతో ప్రభావితుడినైనాను. ఇలాంటి బోధనలు గల మరొక ధర్మమును నేను ఇంత వరకు చూడలేదు. అన్ని ధర్మాలు కేవలం తమ ధర్మము వరకు పరిమితమైనాయి కాని ఏ ధర్మము కూడ ఇలా ఇతర ధర్మముతో సంబంధాలు కొనసాగించాలనే అభిప్రాయమును కల్గిలేవు.

మార్గ్ బర్గ్ పట్టణంలో పని చేయున్న మరొక ప్రభుత్వ ఉద్యోగి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించినది: పొరుగు వారిని హక్కులను నెరవేర్చు విషయంలో ఇస్లాం ఆదేశాలను ఒక క్రైస్తవరాలిగా సగౌరవముగా స్వీకరిస్తున్నాను.

మేయర్ కార్యలయపు ఒక అధికారి ఇలా తెలుపెను: నేను ఏ ఏ విషయాలను గూర్చి చర్చించాలని ఆలోచించానో ఆ విషయాలన్ని ఇక్కడ చర్చించబడ్డాయి.

ఫిన్ లాండ్ దేశానికి చెందిన ఒక మహిళ అతిథిరాలు తన 9 సంవత్సరాల కుమారుడితో మన కార్యక్రమమునకు వచ్చినది. వారిట్లనిరి: నేను నా

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 12, AUG 2021 Issue No. 32.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

చిన్న కుమారిడితో ఈ కార్యక్రమమునకు వచ్చాను. ఇతను కూడ మీ ప్రసంగం వినాలి అనేది నా కోరిక. మీ ప్రస్తావించుచున్న మీ ధార్మిక బోధనలను గూర్చి కూడ ఇతడు తెలుసుకోవాలి. అంతేగాకా మీ వలే ఉత్తములుగా మారవలెను. మరల ఇట్లనిరి: నేను ప్రసంగంతో ఎంతో ప్రభావితురాలినైనాను. నా దృష్టిలో ఇదే స్వచ్ఛమైన ఇస్లాం. మిగిలిన ముస్లింలందరు కూడ వీరినే అనుసరించాలి. ప్రత్యేకించి ఇస్లాం ధర్మములో గల ధార్మిక స్వేచ్ఛ, పొరుగు వారి హక్కులను నెరవేర్చు విషయాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. మీ ఈ సందేశం, మీ బోధనలను అసత్యమైనవి కావు. నా మనోవాంఛ ఏమిటనగా మీ ఇమాంలు ఎవరైన సరే నా ఈ 9 సంవత్సరాల కుమారుడికి ఖుర్ఆన్ నేర్పించాలి. ఇతడు పవిత్ర ఖుర్ఆన్ పఠణం చేస్తూ, తనలో పవిత్రతను ఏర్పర్చుకోవలెను. ఇలాంటి స్థాయి వరకు కూడ వారు ప్రభావితులవుతుంటారు. ఇప్పుడు చెప్పండి ఇది మానవుని కార్యమా?. వాస్తవానికి అల్లాహ్ తాలాయే వారి స్వభావంలో ఈ విధమైన మార్పులు తీసుకవస్తున్నాడు. కావున నేడు మనము ఈ అవకాశంను సద్వినియోగ పర్చుకొని వారిని అల్లాహ్ తాలాకు సామిప్యులను చేయాలి.

మరొక మహిళ ఇట్లు తమ అభిప్రాయమును వెల్లడించిరి: పొరుగు వారిని గూర్చి ఇస్లాం ఆదేశాలు ఎంతో అద్భుతముగా ఉన్నాయి. " మా ధర్మములో కూడ ఇలాంటి బోధనలు ఉంటే ఎంత భాగుండేదో?. "

మరొ మహిళ ఇట్లు తెల్పిరి: మహిళల హక్కులను గూర్చి జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఎంతో భాగా ప్రసంగించారు. ఇతర దేశాలలో మహిళల హక్కులను హరించి వేస్తున్నారు.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తాలా అనుగ్రహము వలన జర్మని జమాఅత్‌లో ప్రచార శాఖ ఎంతో ఉత్సాహాముగా పని చేయుచన్నది. ఇతర శాఖలు కూడ సంవత్సరమంతయు తమ పనులను చక్కబెట్టుకుంటాయి. ఎంతో చక్కగా పని చేస్తున్నాయి. వారు చేసే ప్రచార కార్యక్రమాల ద్వారా అల్లాహ్ తాలా అనుగ్రహము వలన కొన్ని వందల మంది ప్రజల వరకు జమాఅత్ సందేశం చేరుతుంది. అందుకు గల కారణం అక్కడ వ్యతిరేకత కూడ గలదు. ప్రత్యేకించి ఈ వ్యతిరేకత తూర్పు జర్మనీలో రోజు రోజుకు పెరుగుతుంది. అయినా కూడ మనము మన సందేశాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నించాలి. తమ బాధ్యతలను నిర్వర్తించాలి. (ఇన్షా అల్లాహ్)

ఒక చర్చికి చెందిన వార్డన్ మన శాంతి సదస్సు కార్యక్రమములో పాల్గొని ఇట్లనిరి: " ఇది ఎంతో ఆకర్షనీయమైనది, చాలా భాగా యున్నది. నేటి సమాజంకు కావలసిన ఐక్యతను ఈ సమావేశం కల్పిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు తమ ప్రసంగంలో వివిధ ధర్మలలో కలసియున్న విషయాలను పరస్పరం చర్చించుకోవాలని తెలుపే పవిత్ర ఖుర్ఆన్ సూక్తిని వివరించిరి. ఈ సూక్తి ఎంతో స్ఫూర్తినిచ్చినది. ఇది ఆచరణయోగ్యమైన అంశం. ఇందులో ధార్మికేతరులను కూడ పాల్గొనునట్లు చేయవచ్చును. నేడే నాకు ఇస్లాం మరియు క్రైస్తవ ధర్మములో గల బేధము తెలసివచ్చినది. అంతేగాకా ఆరాధనలతో నాటు మానవ సేవ కార్యక్రమాలను నిర్వహించాలి. మానవ సేవ లేనిదే మన ఆరాధనలు మనకు ఎలాంటి ప్రతిఫలమును అందించవు.

మరొక నర్స్ ఫినో గారిట్లు తెల్పిరి: 'జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ప్రపంచీకులు ఇస్లాం ధర్మమును సరిగా అర్థం చేసుకోలేదని, అందువలనే ఉగ్ర వాదులు, ఉగ్ర సంస్థలు ఇస్లాం నామముపై పుట్టుకొచ్చాయని నిరూపించడం నాకు ఎంతగానో నచ్చినది. అంతేగాకా లండన్‌లో జరిగిన ఉగ్రదాడిని జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు ఖండించడం నాకు ఎంతగానో నచ్చినది. "

మరొక వ్యక్తి తన అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " కొన్ని రోజుల క్రితం లండన్‌లో జరిగిన ఉగ్రదాడికి ఇస్లాంకు ఎలాంటి సంబంధము లేదని వారు తమ ప్రసంగంలో తెల్పిరి, అది కేవలం ఒక వ్యక్తిగత విషయం మాత్రమే. పైగా వారు శాంతియుత ధర్మము ముసుగులో ఈ దాడులు చేస్తున్నారు. అంతేగాకా ఆ ఉగ్రదాడికి పాల్పడినది ఒక పిచ్చివాడని తెలినది. వాస్తవానికి అతడు ముస్లిం కూడ కాదు."

మరిక అతిథి (జీ.పి) మరియు ఒక చర్చికి అధ్యక్షుడైన అతిథి ఇట్లు తెల్పిరి: నేను విన్న ప్రసంగము ప్రపంచానికి ఒక దిశా నిర్దేశం సూచించు ప్రసంగం అది. ఆ ప్రసంగం ద్వారా ఇస్లాం శాంతియుతమైన ఒక గొప్ప ధర్మమని కూడ వారు నిరూపించిరి. సరస్పర సంభాషణలు కొనసాగించుటకు ఇలాంటి సందేశం ఎలంతో ఉత్తమమైనది. "

ఒక కంపనీకి చెందిన డైరక్టర్ గారు మన కార్యములో పాల్గొనిరి: వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి: " నేను ఒకసారి మీ నాలుగవ ఖలీఫా గారిని కలుసుకుంటిని. అందుకే మీ జమాఅత్‌ను గూర్చిన కొంత వివరణను నేను సేకరించాను. నేడు కూడ నేను అలాంటి ప్రసంగమునే విన్నాను. వారు తమ ప్రసంగంలో అన్ని కారణాలకు ముస్లింలనుగాని ఇస్లాం ధర్మమును గాని నిందించరాదని తెల్పిరి. నేడు పశ్చిమ దేశాలను చూసినచో వారే ఆయుధాలను అమ్మకం పెట్టారు. ఖలీఫా గారు ఈ విషయంను చర్చించడం కూడ నాకు ఎంతగానో నచ్చినది. అంతేగాకా వారు తమ భావోద్వేగములను అదుపులో పెట్టుకోలేక మనము మన తరువాత తరాల వారికి శాంతియుతమైన ప్రపంచాని, సమాజాన్ని అందించాలి.

---

(9వ పేజి తరువాత చదువుము)

ప్రస్తుత కాలము నందు దౌర్జన్య ఫలములతో నిండిన కేవలము ఒక కొమ్మను మాత్రము చర్చింతిని. కాని ఇది తప్ప మరికొన్ని వందల కొమ్మలున్నవి. అవి దీనికి తక్కువేమి గావు. ప్రపంచము నందు సాధారణముగా న్యాయము, నీతి, నిజాయితి పూర్తిగా మాయమైనట్లు చూచెదము. ప్రపంచ సంపాదన కొరకు కపటము, మోసము హద్దులు దాటినవి. అందరి కంటె ఎక్కువ దుష్టుడే అందరి కంటె యోగ్యుడుగా భావించబడును. వివిధములైన అసత్య మార్గము, ద్రోహము, మోసము, అబద్ధము, అత్యాశతో నిండిన ప్రణాళికలు, నీతీ, నిజాయితీ లేని గుణములు వ్యాపించు చున్నవి. నిర్ణయంతో కూడిన కోపములు, పోట్లాటలు అభివృద్ధి చెందినవి. (మల్ఫూజాత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)

mta INTERNATIONAL
WATCH LIVE
for children's classes, friday sermons, and more

AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AHMADIPEDIA
AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
Search

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz